నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
శనివారం | మార్చి 22, 2025 | www.navatelangana.com

## పందుల వీరంగం.. పంట నాశనం

**నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్**



నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో పందులు పంటలను నష్టం చేస్తున్నట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. పందుల యజమానులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి నర్సింలును వివరణ కోరగా గ్రామసభ పెట్టి పందులను ఊరు బయటకు పంపించేటట్లు చర్య తీసుకుంటామన్నారు.

## సర్కారు బడుల్లో ఏఐ టెక్నాలజీ తో విద్యాబోధన..

**నవతెలంగాణ-గండీడ్**



ప్రభుత్వ పాఠశాలల్లో కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత బోధన ప్రారంభమైంది.మండలంలోని చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణ దేవి, ఆధ్వర్యంలో ప్రారంభించారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు విద్యాశాఖ ఏఐ ని ప్రవేశపెట్టిందని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి ఆర్.జనార్ధన్,మండల ఎంపీడీవో దేవన్న అన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు వీరసేన గౌడ్, టీపీసీసీ అధికార ప్రతినిధి నరసింహారావు, ఉపాధ్యాయులు బోరు కృష్ణయ్య,సికిందర్, హరికృష్ణ, శ్రీనివాస్ చారి,ఉమాదేవి,స్వాతి గ్రామస్తులు ఆంజనేయులు గౌడ్,వెంకటేష్ గౌడ్, కొండమోని పెద్ద వెంకటయ్య,దిగంబర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల్లో స్థానిక సమస్యలు పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎ.రాములు



**నవ తెలంగాణ- మహబూబ్‌నగర్‌ప్రాంతీయప్రతినిధి**

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా మండలం మాచన్‌పల్లిలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.రాములు మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, వ్యవసాయ కూలీలకు 12,500 ఆత్మీయ భరోసా ఇవ్వాలన్నారు. గ్రామంలో రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు.చేయని యెడల ఏప్రిల్ మొదటి వారంలో మండల కేంద్రంలో గల ఎంపీడీఓ -ఎంఆర్ఓ కార్యాలయాల ముందు ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కడియాల మోహన్, మండల నాయకులు వి హనుమంతు, భగవంతు, దున్న ఖాదర్, ప్రజలు తదితరులు ఉన్నారు.

## కవితలు సమాజ హితానికి ఉపయోగపడాలి

**నవ తెలంగాణ- మహబూబ్‌నగర్**

ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ ,పీజీ కళాశాలలో తెలుగు ,హింది విభాగ ఆధ్వర్యంలో ప్రపంచ కవితా దినోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య వి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహిస్తూ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కవితలు సమాజ హితానికి ఉపయోగపడాలని,విద్యార్థుల ఆలోచనలు అక్షర రూపం దాలుస్తూ కవితలుగా మారాలని సూచించారు.విశిష్ట అతిథిగా విచ్చేసిన డాక్టర్ బి.వెంకటయ్య మాట్లాడుతూ రామాయణ,భారత,భాగవతాలలోని కవితా సారాంశాలను,పదాలను,భాషా ప్రయోగాలను వివరిస్తూ వాడుక పదాలతో కూడా కవిత్వం రాసే విధానాన్ని వివరించారు. విశిష్ట అతిథి డాక్టర్. కళ్యాణి నరసింహారావు హింది సహాయ ఆచార్యులుగారు మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కవితలు రాయాలని, హిందీలోని పద్య,గద్య,సాహిత్యం గురించి వివరించి విద్యార్థులను జాతీయ స్థాయి కవితా పోటీలలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కవితా పోటీలలో లలిత (ప్రథమ) శ్రావణి (ద్వితీయ )నందిని (తృతీయ) బహుమతులు గెలుపొందారు. కార్యక్రమంలో తెలుగు, హిందీ విభాగాధిపతి డాక్టర్ ఎన్. లక్ష్మీ నరసింహారావు,కామర్స్అధ్యాపకులుడాక్టర్ మధుసూదన శర్మ,కెమిస్ట్రీ అధ్యాపకులు డాక్టర్ ఎం ప్రవీణ్ కుమార్ ,తెలుగు అధ్యాపకులు డాక్టర్ ఎం సునీత, హేమలత,ప్రభాకర్ శ్రీకృష్ణుడు,లింగమయ్య,హిందీఅధ్యాపకురాలు కే హేమలత, సంస్కృత అధ్యాపకులు బి వెంకటరెడ్డి , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## 23న ప్రైవేట్ నర్సింగ్ హోం, ఆల్ వర్కర్స్ యూనియన్ సమావేశం

**నవతెలంగాణ- మహబూబ్ నగర్**

పట్టణంలోని ప్రైవేట్ నర్సింగ్ హోమ్స్, అన్ని ప్రైవేట్ క్లీనిక్ లో పని చేయుచున్న నర్సులు, ఆల్ వర్కర్స్ సమావేశాన్ని ఈనెల 23వ తేదీన జిల్లా కేంద్రంలోని రెడ్ క్రాస్ సొసైటీ భవనంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఐఎన్ టి యుసి జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్, ప్రైవేటు నర్సింగ్ హోమ్ నర్స్, ఆల్ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బాబు మియా తెలిపారు. జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రిల్లో పని చేయుచున్న సిబ్బంది తీవ్ర పని ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. వారికి రోజుకు 6 గంటల డ్యూటీ, నెలకు 4 వీక్ ఆఫ్‌లు, సంవత్సరమునకు 15 రోజులు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్యావసర ధరలతో పోల్చినప్పుడు వారికి యాజమాన్యాలు చెల్లిస్తున్న వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయని అన్నారు. జిల్లా కేంద్రంలోని అన్ని ప్రైవేట్ నర్సింగ్ హోమ్లలో పని చేయుచున్న సిబ్బంది కొరకు ఐ.ఎన్.టి.యు.సి. అనుబంధంగా యూనియన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారుఈ సమావేశంలో పట్టణంలో అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్‌లో పనిచేయు ఆల్ వర్కర్స్ , అన్ని ప్రైవేట్ క్లీనిక్లలో పని చేయువారు హాజరు కావాలని కోరారు. సమావేశంలో నాయకులు ఫక్రుద్దీన్ ఖురేషి, అషు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన వరి పంట.. అడుగంటిన బోరు

**నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్**



నవాబుపేటమండలోని చౌటపల్లి గ్రామానికి చెందిన రామాం జనేయులు అనే రైతు. 4 ఎకరాలు కౌలుకు తీసుకుని వరి పంట పండిస్తున్నారు. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ఒక్కసారిగా బోరు బంద్ కావడంతో చేను ఎండిపోతుందని రైతు తెలిపారు. సాయం కాలం రెండు బోర్లు 500 ఫీట్లు చొప్పున వేపించడంతో నీళ్లు కూడా రాలేవు సుమారు బోర్లకి లక్ష పెట్టుబడికి లక్ష రూపాయలు, రెండు లక్షల అప్పు తీసుకొచ్చి పెట్టడంతో ఫలితం లేకుండా పోయిందన్నారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి సాయం చేయాలని ప్రభుత్వమైనా తనను ఆదుకోవాలని కోరుతున్నారు.

## నీటి ట్యాంకును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్**

నవాబుపేట మండలోని మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గంట లక్ష్మమ్మ ఇంటి ముందు ఉన్న వాటర్ ట్యాంక్ ను గత ప్రభుత్వంలో ప్రభుత్వ డబ్బు రూ.93లతో నిర్మించారు. ట్యాంక్‌ను కొందరి అండతో గంట లక్ష్మమ్మ, గంట రమేష్ ఇద్దరు కులాగొట్టడం జరిగిందన్నారు. గ్రామస్తులు పోలీసులకు అధికారులకు సమాచారమిచ్చారు.ట్యాంకును కూలగొట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వ డబ్బులతో కట్టిన ట్యాంకును ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## మహిళ చట్టంపై అవగాహన

**నవ తెలంగాణ -మహబూబ్ నగర్**

పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ పరిష్కార చట్టం 2013 చట్టం పై మహిళలందరికీ అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిర అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మహిళ ఉద్యోగినులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డి.ఇందిరా మాట్లాడుతూ కార్యాలయంలో పని చేయు ప్రదేశంలో లైంగిక వేదింపుల పై న్యాయ అవగాహన సదస్సు ను నిర్వహించారు. మహిళలు ఎక్కడికి వెళ్ళిన భద్రత లేకుండా పోతుందన్నారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ మోహన్ రావు మాట్లాడుతూ పని ప్రదేశం లో మహిళల పై వేదింపులు జరిగినట్లితే మీరు మీ ఇంటర్నల్ కంప్లేనేంట్ కమిటీ లో కంప్లయింట్ ఇవ్వాలని తప్పకుండ ఆక్షన్ తెసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, అడిషనల్ ముసాయిదా బేగం,ఎంవీఎస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి , మహిళ ఉద్యోగినులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు ప్రారంభం

- పోలీసు బందోబస్తు మధ్య పరీక్షల నిర్వహణ
- 99 శాతానికి పైగానే హాజరు
- సమస్యలు పాతవే... పరిష్కారం ఏదీ ?


మిడ్జిల్‌లో..

**నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి**

పది పరీక్షల నిర్వహణలో అధికారులు గతం నుంచి గుణపాఠం తీసుకున్నట్లుగా లేదు.పరీక్షా కేంద్రాల వద్ద అవే సమస్యలు దర్శన మిస్తున్నాయి.దూర ప్రాంతం నుంచి వచ్చే వారికి రవాణా సదుపాయం ఏర్పాటు చేయకపోవడం వల్ల విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి అనేక తిప్పలు పడుతున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు పహారా పెట్టారు కాని మంచి నీటి సౌకర్యం ప్రాథమిక చికిత్సకోసం ఏఎన్ఎంల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం వంటివి ఏర్పాటు చేయకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. ప్రతియేటా పరీక్షల సమయంలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. పల్లెటూర్ల నుంచి వచ్చే విదార్థుల కోసం రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

పది పరీక్షలకు మహబూబ్‌నగర్ జిల్లాలో 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.13,038 మంది విద్యార్థులు హజరు కావాలి. ఇందులో రెగ్యూలర్ విద్యార్థులు 12,769 మంది విద్యార్థులు ఉండగా 269 మంది ప్రయివేటు విద్యార్థులున్నారు.ఇక్కడ 60 మంది సీఎస్, 60 మంది డిఓలను నియమించారు.అంతేకాదు పరీక్ష కేంద్రాలల్లో నిర్వహణ కోసం 651 మంది ఇన్విజిలేటర్లను నియమించారు.4 గురు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు. నారాయణపేట జిల్లాలో 39 పరీక్షా కేంద్రాలున్నాయి ఇందులో ఒకటి ప్రయివేటు వారికి కోసం ఏర్పాటు చేశారు. 410 మంది ఇన్విజిలేటర్లు ఉన్నారు.7631 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఇన్విజిలేటర్లు 39 మంది సీఎస్‌లు 39 మందిని ఏర్పాటు చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 10598 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా 60 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.10,557 మంది పరీక్షలు రాయగా 10,528 మంది పరీక్షలకు హాజరయ్యారు. 99.70 శాతం పరీక్షలకు హాజరయ్యారు.వనపర్తి జిల్లాలో 6,853 మంది పరీక్షలు రాస్తుండగా 36 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.ఇక్కడ 6853 మందికి 6842 మంది పరక్షలకు హాజరయ్యారు. గద్వాల జిల్లాలో 7717 మందికి గాను7665 మంది పరీక్షలు రాస్తున్నారు. 32 మంది విద్యార్థులు గౌర్హాజరయ్యారు.వీరి కోసం 40 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 430 మంది ఇన్విజిలేటర్లు, 40 మంది చీఫ్ సూపరిండెంట్‌లు,40 మంది సిట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారు.

### పది పరీక్షకు దూరం



**నవతెలంగాణ ఊట్కూర్**

మండల కేంద్రమైన ఊట్కూర్ లోని పెద్ద పీర్ల గడ్డ ప్రాంతానికి చెందిన మాసూం ఖాజాబీ కుమారుడైన ఉమేర్ శుక్రవారం 10వ తరగతి పరీక్ష రాయడానికి పరీక్ష సెంటర్ కు వెళ్లడంతో దాదాపు 15.:20 నిమి షాలు ఆలస్యమైందని గేట్ బయటనే అధికారులు విద్యార్థికి వెనికి పంపి ంచారు చేసేది ఏమీ లేక విద్యార్థి నిత్సా హంతో తిరిగి ఇంటికి వెళ్లిపోయాడు.

### మౌలిక వసతులు కరువు

ఉదయం తొమ్మిది గంటలకే పది పరీక్షలు ప్రారంభం అయితే బాగుండేది. ఏఎన్ఎంలు అందు బాటులో ఉండటం లేదు. ముఖ్యంగా తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడం లేదు.ప్రతి పాఠశాలలో మినరల్ ట్యాంకు ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థులు నల్లానీటినే తాగనున్నారు. పరీక్షల ముందైన మినరల్ వాటర్ సౌకర్యం కల్పించలేదు. విద్యుత్ సౌకర్యం ,మరుగుదొడ్లు అవసరం మేరకు లేవు.

**భరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహబూబ్‌నగర్**

### ఉక్కపోతతో పరీక్షలు రాయలేక పోతున్నాం

పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం మరిచారు. పరీక్షా కేంద్రాలలో ఉక్కపోతకు ఉండలేక పోతున్నాం. చెమటలతో పరీక్షా పేపర్లు తడిసిపోతున్నాయి. అందుకే పరీక్షా కేంద్రాలలో తగిన ఫ్యాన్ సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

**మాధవి, 10వ తరగతి విద్యార్థి, మహబూబ్‌నగర్**

## పది పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ

**నవతెలంగాణ మహబూబ్ నగర్ (భూత్పూర్ )**



పదవ తరగతి పరీక్షలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహత్మా గాంధీ రోడ్,క్రీస్తు జ్యోతి విద్యాలయం, భూత్పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసు కున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి తొలి రోజు పరీక్షలకు మొత్తం12785 మంది విద్యార్థులు నమోదు కాగా, వీరిలో 12744 మంది హాజరై,99.68 హాజరు శాతం నమోదయ్యిందని,41 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. భూత్పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు ఉన్నారు.

## కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలి: సీపీఐ(ఎం)



**నవ తెలంగాణ -జడ్చర్ల**

రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను పారదర్శకంగా అమలు చేయాలని, కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పీ.జగన్ అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జడ్చర్ల మున్సిపల్ పట్టణం 5వ వార్డు నాగసాల లో ప్రజా సమస్యలపైన సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం మున్సిపల్‌గా మారి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా సమస్యలు వార్డులో చెత్తల పేరుకు పోయాయన్నారు. పరిష్కారం చేసే నాధుడే కరువయ్యాడన్నారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ వార్డులో అస్తవ్యస్తంగా తయారయిందన్నారు. పరిష్కారం కోసం ఎన్నో దఫాలుగా మున్సిపల్ అధికారులకు విన్నవించిన నేటికీ పరిష్కార మార్గం దొరకలేదని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా వార్డులో ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారులు కాగితాల కే పరిమితమయ్యారని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. గత పది సంవత్సరాల నుండి ఏ ఒక్క లబ్ధిదారునికి ఇల్లు రాలేదని ఆయన అన్నారు. వార్డులో గత 20 సంవత్సరాలుగా అంగన్వాడి భవనాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ కమ్యూనిటీ భవనాలు, డ్వాక్రా భవనాలు లేక ప్రజలు ఎన్నో విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనియెడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వార్డు ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జయరాములు, వి శ్యాంసుందర్, పి నర్సింలు, ప్రసాద్ వార్డు మహిళలు పాల్గొన్నారు.

## నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి : సీఐటీయూ



**నవతెలంగాణ -మహబూబ్ నగర్**

కార్మికుల సమస్యల పైన శుక్రవారం చలో హైదరాబాద్ కార్యక్రమం ఉన్నందున, జిల్లా వ్యాప్తంగా సీఐటీయూ జిల్లా నాయకులను అరెస్టులను ప్రజాసామిక వాదులు ఖండించాలని సీఐటీయూ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ లో జిల్లా కార్యదర్శి కురుమూర్తి, కోశాధికారి చంద్రకాంత్, నాయకులు విష్ణువర్ధన్ ,జహంగీర్ జడ్చర్లలో జిల్లా ఉపాధ్యక్షులు సత్తయ్య ,మున్నా ఆకుల వెంకటేష్, చింతకుంటలో జిల్లా నాయకులు వేణుగోపాల్, ఆంజనేయులు తోపాటు జిల్లాలో వివిధ మండలాల్లో సీఐటీయూ మండల నాయకులను చలో హైదరాబాద్ వెళ్లకుండా అక్రమంగా అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈఎస్ఐ ,బోనస్, గ్రాటిటీ ,పెన్షన్ తదితర హక్కుల అమలుకోసం హైదరాబాదుకు వెళ్ళనీయకుండా ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం, హౌస్ అరెస్టులు చేయడం, వెళుతున్న కార్యకర్తలను నిర్బంధంలోకి తీసుకోవడం పట్ల సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ప్రభుత్వ వైఖరిపై తీవ్రంగా మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఇతవు పలికారు.

## నేడు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్**



రాజపూర్ మండలంలోని సింగమ్మగూడ తాండ గ్రామపంచాయతీలో గల అంజన తండాలో శ్రీ వెంకటేశ్వర స్వామి నాలుగోవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని రాజాపూర్ మండల మాజీ జడ్పీటీసీ మోహన్ నాయక్ విజ్ఞప్తి చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి నల్గొవ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు మార్చి 22న గణపతి పూజ, నవగ్రహ పూజ 23న సకల దేవారాదన ,కుంకుమార్చన, హోమం. 24న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణ హోత్సవం, బోగ్ బండార్ అన్నదానం కార్యక్రమంలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా గౌరవ మాజీమంత్రి వర్యులు లక్ష్మారెడ్డి ,స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి విచేయుచున్నారు. కావున ఈ కార్యక్రమనికి మాజి ఎంపీపీ , మండల మాజీ సర్పంచ్లు, మాజి ఎంపీటీసీలు, మాజి ఉపసర్పంచులు,పార్టీ నాయకులు కార్యకర్తలు, స్వామి వారి భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పదిపరీక్షా కేంద్రాన్ని అధికారుల పరిశీలన


బాలానగర్‌లో..

**బాలానగర్ :** బాలానగర్ మండల కేంద్రంలో జెడ్పిహెచ్ఎస్ నాలుగు సెంట్రల్ గాను శుక్రవారం మండల కేంద్రంలో మూడు సెంటర్లలో కలిపి 633 మంది విద్యార్థులు విద్యార్థుల గాను ముగ్గురు విద్యార్థులు గైరాజరయ్యారు అయినట్లు మండల విద్యాధికారి శంకర్ నాయక్, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మూడు సెంటర్లలో 144 సెక్షన్ విధించినట్లు బాలానగర్ ఎస్ఐ లెనిన్ తెలిపారు.

**మిడ్జిల్:** మండల కేంద్రంలోని పదో తరగతి ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల నుండి మొత్తం 345 మంది విద్యార్థిని విద్యార్థులు గాను ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యా విద్యార్థులు హాజరు కాలేదని పరీక్ష నిర్వాహకులు, మురళీకృష్ణ, రాములు తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, చైతన్య భారతి పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు రెండు సెంటర్లలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## పెంటమ్మ మరణం కుటుంబానికి తీరని లోటు

**నవతెలంగాణ -మిడ్జిల్**

కుటుంబ యజమాని పెంటమ్మ మరణం కుటుంబానికి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే చర్ల కోల లక్ష్మారెడ్డి అన్నారు.మండలంలోని కంచనపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పెంటమ్మ కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం కొత్తూరు గ్రామానికి చెందిన పరమటి వెంకటయ్య ఇటీవల మృతి చెందడంతో,అదే గ్రామానికి చెందిన గంగనామోని మల్లేష్ కొన్ని రోజుల క్రితం క్రికెట్ ఆడుతూ ప్రమాదవశత్తు కాలు విరగడంతో అతని పరామర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ బరిగెల సుదర్శన్,మండల పార్టీ అధ్యక్షులు బేవిని పాండు యాదవ్,మాజీ జడ్పీటీసీ శశిరేఖా బాలు,మాజీ సర్పంచ్ లు రాధిక వెంకట్ రెడ్డి,సంయుక్త రాణి జైపాల్ రెడ్డి,రాధిక ప్రతాప్ రెడ్డి, కృష్ణయ్య, మండల నాయకులు శ్రీనివాసులు, సుకుమార్,మంద భీమ్ రాజ్,రాఘవేందర్,గోపాల్,కంచనపల్లి జంగయ్య ముదిరాజ్,జగన్ గౌడ్,అంజనేయులు,వరుణ్ రాజ్, రవీంద్ర, నరేష్,యాదయ్య రామకృష్ణ,సురేష్ కుమార్,శ్రీశైలం రఫిక్, భాస్కర్,మల్లేష్, దశరాథం పెంటమ్మ కుటుంబ సభ్యులు శంకరయ్య, చెన్నయ్య, నాయకులు పాల్గొన్నారు.

## కార్మికుడి కుటుంబానికి 25 లక్షలు ఇవ్వాలి

**నవ తెలంగాణ- మహబూబ్ నగర్**

పాలమూరు యూనివర్సిటీ లో నిర్మాణం చేస్తున్న మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 25 లక్షల ఇవ్వాలని భవన నిర్మాణ సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.శుక్రవారం పాలమూరు యూనివర్సిటీలో కళాశాల నిర్మాణం చేస్తున్న చుక్కని రమేష్ తండ్రి చెన్నప్ప 45 సంవత్సరాలు సెంట్రింగ్ కార్మికుడు సెంట్రింగ్ పనులు చేస్తుండగా రెండో అంతస్తు నుంచి క్రిందపడి గాయాలు అయ్యాయి.వీరిని నవోదయకు ఆస్పత్రికి, అక్కడి నుంచి ఎస్వీఎస్ హాస్పిటల్‌కి తరలించారు.అక్కడినుంచి హైదరాబాద్ తీసుకెళ్లిన చనిపో యారని తెలిపారు.రూరల్ మండలం గాజులపేట గ్రామానికి చెందిన వారు.ఆయనకు నలుగురు పిల్లలు ఉన్నారన్నారు. ఆయన కుటుంబానికి కాంట్రాక్టర్ 25 లక్షల రూపాయలు కాంట్రాక్టర్ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## 'సంత అభివృద్ధికి అందరూ సహకరించాలి'

**నవతెలంగాణ -మహబూబ్‌నగర్ డెస్క్**

మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన కొల్లూరు గ్రామంలో సంత శుక్రవారం జరుగుతుంది అక్కడ చుట్టుపక్కల గ్రామాలు తండాలు అత్యధికంగా ఉండడంతో ఆ సంత మరింత రద్దీగా కొనసాగుతుంది కానీ అక్కడ సంత జరిగే స్థలంలో రోడ్డు చిన్నగా ఉందని అక్కడ కూరగాయలు వస్తువులు పలు రకాల సంతలో అమ్ముడుపోయే కిరాణా సామాగ్రిని అమ్ముకునేందుకు వ్యాపారులకు చాలా ఇబ్బందులుగా ఉంటుందని పలువురు వ్యాపారస్తులు, గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. కానీ అక్కడ కొన్ని ఏళ్లుగా అదే స్థలంలో సంత కొనసాగుతుందని కొందరు మాత్రం అక్కడే ఉండాలని అంటున్నారు. కొందరు మాత్రం విశాలమైన ప్రదేశంలో ఉంటేనే అన్ని వ్యాపారాలకు అణువుగా ఉంటుందన్నారు. ఇక్కడి నుండి పెద్ద రోడ్డుకు బ్యాంకు నుంచి బ్యాంకు చౌరస్తాలో ఉండే రోడ్డు నుంచి హనుమాన్ టెంపుల్ వరకూ కొనసాగించాలని మరికొందరు కోరారు. కూరగాయలు కొనాలన్నా వస్తువులు కొనాలన్నా మరేదైనా కొనాలన్నా కూడా సంతలోకి వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఏది ఏమైనా గ్రామ పెద్దలందరూ కలుసుకొని మూకుమ్మడిగా తీర్మానం చేశామన్నారు. సంతను విశాలమైన ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని వారు కోరారు.

## ఆర్థిక సహాయం అందజేత

**నవతెలంగాణ - జడ్చర్ల**

ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు 3వవార్డులో గల రాజీవ్‌నగర్ కాలనీలో నివసించే యాదయ్య భార్య బాలమణి ఆకాల మరణవార్త విని వారి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బొక్క రాఘవేందర్,ధ్యాప అశోక్ రెడ్డి 5000/- ఆర్థిక సహాయం అందించారు. ఇందులో యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులుబాలరాజ్, రాఘవేందర్, మల్లికార్జున్, గిరిప్రసాద్ యాదవ్, తయూబ్,రాము, మణెమ్మ ఉన్నారు.



## పెండింగ్ నిర్మాణ పనులన్నీ పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి
- పంచాయతీ రాజ్,ఆర్అండ్‌బి, ఈ డబ్ల్యూ ఐడీసీ శాఖలపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ - వనపర్తి



జిల్లాలో వివిధ శాఖల పరిధిలో పెండింగ్ లో ఉన్న నిర్మాణ పనులను మార్చి చివరి తేదీ నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఈ డబ్ల్యూ ఐ డి సి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, ఈ డబ్ల్యూ ఐ డి సి శాఖల పరిధిలో పెండింగ్లో ఉన్న పనులను మార్చి చివరి తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్ ఫండ్స్ కింద పంచాయతీ రాజ్ శాఖకు కేటాయించిన 44 పాఠశాలల్లో, ఈడబ్ల్యుఐడీ సిటీ కేటాయించిన 20 అంగన్వాడీ భవనాల్లో, ఆర్ అండ్ బి కి కేటాయించిన నాలుగు అంగన్వాడి భవనాల్లో మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, పంచాయతీరాజ్ శాఖ, ఆర్ అండ్ బి శాఖల పరిధిలో ఎఫ్ డి ఆర్ నిధులతో చేపట్టిన సిసి రోడ్ల పనులు కూడా వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి చేయడమే కాకుండా వాటికి సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికెట్లను కూడా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక మన ఊరు మనబడి కి సంబంధించి తుది దశకు చేరుకుని బిల్లులు రాక పెండింగ్లో నిలిచిపోయిన పాఠశాల భవనాలను గుర్తించి వాటిని వేగంగా వాడుకలోకి తెచ్చేలా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, పంచాయతీరాజ్ ఈఈ మల్లయ్య, ఆర్ అండ్ బి డి ఈ సీతారామస్వామి, ఈడబ్ల్యుఐడీసీ ఈఈ, ఆయా శాఖల డి ఈ లు ఏఈలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను సంరక్షించాలి: ఎంపీఓ

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నంచర్ల గ్రామంలో శుక్రవారం మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీ పరిశీలించి వేసవిలో చెట్లు వాడిపోకుండా నీరు పోసి జాగ్రత్తగా పెంచాలని చూపించారు. ప్రతి శుక్రవారం వాటరింగ్ డే నిర్వహిస్తామని ఆయన తెలిపారు. చెట్లు ఎండిపోకుండా తగు జాగ్రత్త తీసుకోవాలని గ్రామ కార్యదర్శికి ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. అదేవిధంగా గ్రామంలోని మురుగు కాలువలను, రోడ్లను ప్రతిరోజు శుభ్రపరచాలని గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామంలోని కంపోస్ట్ చేయరు షెడ్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ , ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## లక్ష్మీనారాయణకు ఘన స్వాగతం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఖిల్లా గణపురం మండలానికి డిప్యూటీ తహసీల్దారుగా వచ్చినటువంటి లక్ష్మీనారాయణకు కాంగ్రెస్ యువ నాయకుడు ఆగారం ప్రకాష్ స్వాగతం పలికారు. మండలంలో గ్రామ ప్రజలకు బాధ్యతతో అన్నివేళలా సహాయ సహకారాలు అందించాలని, మండల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వెంకట్రావు, లచ్చిరెడ్డి, నరేందర్, కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా ఒకేషనల్ బ్రిడ్జి కోర్స్ పరీక్షలు

నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఒకేషనల్ బ్రిడ్జి కోర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు.మొత్తం విద్యార్థులు 925కు గాను 850 మంది హాజరయ్యారని, 75 మంది డుమ్మా కొట్టారని తెలిపారు మొత్తంగా 91.80శాతంగా హాజరయ్యారని ఆయన తెలిపారు.

## రెవెన్యూ సిబ్బందికి వైద్య పరీక్షలు.

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల కేంద్రం నందు శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో సిబ్బందికి తిప్పడంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందితే వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అసంక్రమిత వ్యాధులు బీపి, షుగర్ ఉన్నవారికి పరీక్షలు చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టరు ఫయాజ్ అహ్మద్, డాక్టర్ సరిత, సూపర్వైజర్ సురేందర్ గౌడ్, ఏఎన్ఎం, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అరెస్టులతో ఉద్యమాలని ఆపలేరు

నవ తెలంగాణ - వీపనగండ్ల

భవన కార్మిక రంగ సమస్యలు పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునివ్వగా మండల కేంద్రంలోని సిఐటియు మండల నాయకులు ఆశన్న, రామన్ గౌడ్ లక్ష్మణ్ వెంకటేశ్వర్ గౌడ్ రాముడు రఘు లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది . ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు ఆశన్న మాట్లాడుతూ 60 సంవత్సరాలు పైబడిన భవన కార్మికులకు పదివేల పెన్షన్ ఇవ్వాలని, రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 11వేల లేబర్ కార్డులను ఇవ్వాలని, కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్ ఇవ్వాలని పలు డిమాండ్ల పరిష్కారం కోసం హైదరాబాద్ కు చేపట్టే ధర్నాకు వెళ్లకుండా కార్యకర్తలను అరెస్టు చేయడం తగదు అన్నారు. అరెస్టులతో ఉద్యమాల్ని ఆపలేరని అన్నారు

## ఎమ్మెల్యే జిఎంఆర్‌కు కృతజ్ఞతలు

నవతెలంగాణ - మదనాపురం

దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి సహకారంతో మదనాపురం మండలం దుప్పల్లి గ్రామ నూరే మహమ్మది మజీద్ కు కాంపౌండ్ వాల్ మంజూరు కావడం జరిగిందని ముస్లిం సోదరులు అన్నారు.శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.అడిగిన వెంటనే నిధులను కేటాయించి తోడ్పడిన జిఎంఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా మైనారిటీ కార్యదర్శి ఖాజా మైనద్దిన్,కొత్తపల్లి లిఫ్ట్ ప్రెసిడెంట్ రాజవర్దన్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయుడు,గ్రామ అధ్యక్షులు చింతకుంట శేఖర్,వర్కింగ్ ప్రెసిడెంట్ నజీర్,నాగరాజ్ యాదవ్,ఖాసిం, నాగరాజు, హరికృష్ణ, గోపాల్,చుక్కమాసన్న,రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు కింద పడి రేషన్ డీలర్ మృతి

నవతెలంగాణ- పెబ్బేరు



ప్రయాణిస్తున్న బస్సులో నుంచి కింద పడి అదే బస్సు టైరు బాడీ పైకి ఎక్కడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ శివారులోని ఎస్సీ కాలనీ వద్ద జరిగింది. పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. పెబ్బేరు మున్సిపాలిటీలోని చెలిమిల్ల గ్రామానికి చెందిన రేషన్ డీలర్ హనుమంతు. అనే వ్యక్తి పనిమీద వనపర్తికి వెళ్లి కోదాడ ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులో పెబ్బేరుకు వస్తున్నాడు. పట్టణ శివారులోని ఎస్సీ కాలనీ రాగానే బస్సు దిగేందుకు ఫుట్ స్టే వద్ద నిలబడ్డాడు. ముందర వెళ్తున్న లారీని క్రాస్ చేస్తున్న సమయంలో బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో ఫుట్ స్టే వద్ద నిలబడిన హనుమంతు ఒక్కసారిగా బస్సు ముందుకు పడటంతో ఆ బస్సు అతనిపై ముందరి టైరు కడుపు భాగం పైకి ఎక్కి కొంత దూరం లాక్కెళ్లింది. దీంతో ఆ వ్యక్తి స్పాట్లోనే చనిపోయాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు హనుమంతుకు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

## చలో అసెంబ్లీ ముట్టడి నాయకుల అరెస్టు

నవతెలంగాణ - వనపర్తి / పెబ్బేరు

చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్న, జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా చీఫ్ ప్రమోటర్ పుట్ట బాలరాజు, ప్రమోటర్ ఉందేకోటి నాగేంద్రం, జిల్లాలో అన్ని మండలాల ముఖ్య నాయకులను గురువారం అర్ధరాత్రి వారి ఇళ్లల్లో వెళ్లి పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకెళ్లిన పోలీసులు శుక్రవారం సొంత పూజ కథపై వదిలేశారని జిల్లా చీఫ్ ప్రమోటర్ ఒక ప్రకటనలో పుట్ట బాలరాజు పేర్కొన్నారు.

## బడ్జెట్లో వికలాంగులకు మొండి చేయి

నవతెలంగాణ - వీపనగండ్ల

రాష్ట్ర ప్రభుత్వం 2025 , 20 26 వార్షిక బడ్జెట్లో వికలాంగులకు నిధులు కేటాయించకుండా మొండి చేయి చూపిందని ఎన్పిఆర్ డీ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ప్రభు స్వామి, నరసింహ అన్నారు.. వనపర్తి లో బడ్జెట్లో వికలాంగులకు నిధులు కేటాయించినందుకు నిరసనగా బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 2024, 25 వార్షిక బడ్జెట్లో కూడా అన్యాయం చేశారని, అదేవిధంగా ఈ సంవత్సరం వార్షిక బడ్జెట్లో కూడా వికలాంగులకు పైసా నిధులు కూడా కేటాయించలేదన్నారు.పెన్షన్ల పెంపు కోసం నిధులు కేటాయించకుండా ఏంటని ప్రశ్నించారు. ఎన్నికల ముందు వికలాంగుల ఓట్లు వేయించుకుని, తీరా వారిని విస్మరించడం అన్యాయమన్నారు. 2016 ఆర్పీడీ ప్రకారం బడ్జెట్లో కార్పొరేషన్ కి 5 శాతం నిధులు, 11,349.1 కోట్ల నిధులు కేటాయించాల్సి ఉండగా, పైస నిధులు కూడా కేటాయించలేదన్నారు.బడ్జెట్ ను సవరించి వికలాంగులకు ఐదు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే వికలాంగులను సమీకరించి ఆందోళన పోరాటాల ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్ సుందర్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి , జిల్లా మహిళా విభాగం కన్వీనర్ భాగ్యలక్ష్మి, కో కన్వీనర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# పది పరీక్షలు ప్రారంభం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
- మొదటి రోజు 6842 మంది విద్యార్థుల హాజరు
- జిల్లావ్యాప్తంగా 11 మంది విద్యార్థులు గైర్హాజరు





నవతెలంగాణ - వనపర్తి

పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం ఉదయం 9.30 నుండి వనపర్తి జిల్లాలోని 36 కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కలక్టర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పోలీస్ బందోబస్తు, ప్రాథమిక తాత్కాలిక వైద్య కేంద్రం, విద్యార్థులకు తాగు నీరు వంటి మౌలిక ఏర్పాట్లను పరిశీలించారు.ప్రశ్నా పత్రాలు తెరిచే సూపరింటెండెంట్ హాల్లో సి.సి. కెమెరా ఏర్పాటు చేశారా లేదా అని పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్ లతో సహా పరీక్ష కేంద్రంలో ఏ ఒక్కరికీ సెల్ ఫోన్ లోపలికి తీసుకువచ్చే అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా సరే సెల్ ఫోన్ పరీక్ష కేంద్రం బయటనే ఉంచి రావాల్సి ఉంటుందని తెలియజేశారు.వనపర్తి జిల్లాలో 36 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 6853 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా మొదటి రోజు 6842 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 11మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి తెలిపారు. ఈ డి. ఈ. ఒ మొహమ్మద్ అబ్దుల్ గని, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి కలక్టర్ వెంట ఉన్నారు.

**వనపర్తి** :పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జీ వెంకటేశ్వర్లు సూచించారు. శుక్రవారం చిన్నంబావి మండల పరిధిలోని పెద్దదగడ జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సమయానికి రావాలని, హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలని సూచించారు. పోలీస్ బందోబస్తు, ప్రాథమిక తాత్కాలిక వైద్య కేంద్రం, విద్యార్థులకు తాగు నీరు వంటి మౌలిక ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశ్నా పత్రాలు తెరిచే సూపరింటెండెంట్ హాల్లో సి.సి. కెమెరా ఏర్పాటు చేశారా లేదా అని పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్ లతో సహా పరీక్ష కేంద్రంలో ఏ ఒక్కరికీ సెల్ ఫోన్ లోపలికి తీసుకువచ్చే అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా సరే సెల్ ఫోన్ పరీక్ష కేంద్రం బయటనే ఉంచి రావాల్సి ఉంటుందని తెలిపారు.

**వీపనగండ్ల** : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలురవున్నత పాఠశాలలో శుక్రవారం రోజు నిర్వహించిన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ నరసింహ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో 141 మంది విద్యార్థులకు గాను 140 మంది హాజరు కావడం జరిగిందని, ఒకరు హాజరు కాలేదు అన్నారు పోలీస్ బందోబస్తు తో, వసతులు ఏర్పాటు చేశారు.

**వనపర్తి రూరల్** : పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వనపర్తి లోని సరస్వతి శిశు మందిర్ స్కూల్, హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నారని 6,853 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని ఈ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైనటువంటి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు పరీక్ష కేంద్రాలకు పరీక్ష పత్రం ను తీసుకు వచ్చేటప్పుడు తిరిగి తీసుకు వెళ్ళేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ కృష్ణ ,వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్, పోలీస్ అధికారులు ,సిబ్బంది తదితరులు ఉన్నారు.

**ఆత్మకూరు** : ఆత్మకూరు మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలు ప్రారంభమైనాయి. పట్టణంలో మూడు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ హైస్కూల్లో మూడు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి రోజు మూడు కేంద్రాల్లో కలిపి 633 మంది విద్యార్థులు గాను 632 మంది విద్యార్థులు పరీక్ష రాసిన మండల విద్యాధికారి బాలరాజు తెలిపారు. ఒకరు గైరాజరైనట్లు ఆయన తెలిపారు.



## పీజేపీ కార్యాలయం ఎదుట రైతుల నిరసన

నవతెలంగాణ - పెబ్బేరు



నీటి మునక రైతులకు పరిహారం ఇవ్వరా అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు అన్నారు. శుక్రవారం పి జె పి డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా సాగునీరు పెద్ద దగడ చెరువు నిండి 132 ఎకరాల పట్టా భూములు 25 సంవత్సరాల నుండి మునకకు గురవుతున్న పేద రైతు పట్టా భూములకు ఎకరాకు 30 లక్షల రూపాయలు ఇవ్వాలని గత 25 సంవత్సరాల నుండి నీటి మునక వలన పంటలు పంటనందున ప్రతి ఎకరాకు సంవత్సరానికి 50వేల రూపాయలు పంట నష్టపరిహారం ఇవ్వాలని పెద్ద దగడ చెరువు మునక భూనిర్వాసితులు పి జె పి ఎస్ ఈ పెబ్బేరు కార్యాలయం ముందు దగడపల్లి గ్రామ రైతులు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు నిరసన తెలియజేసి డి ఈ కి, ఈఈ లకు వినతి పత్రం ఇచ్చారు. నేటికి భూ నష్ట పరిహారాలు ఇవ్వలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ యంత్రాంగం, సంబంధిత పిజెపి యంత్రాంగం తక్షణమే స్పందించి ప్రతి ఎకరాకు 30 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలన్నారు. కార్యక్రమంలో రైతులు కురుమయ్య, జీ వెంకటస్వామి రాదయ్య ,వేనయ్యా భగవంతు, లక్ష్మయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. ఆంజనేయులు ఉన్నారు.

## బడ్జెట్ సవరించి 5 శాతం నిధులు కేటాయించాలి: ఎన్పిఆర్‌డీ

నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చేయి చూపిందని, వికలాంగుల పెన్షన్ పెంపు కోసం బడ్జెట్లో నిధులు కేటాయింపు చేపట్టలేదని, కాబట్టి బడ్జెట్ను సవరించి ఐదు శాతం నిధులను ప్రత్యేకంగా కేటాయించా ల్సిందేనని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక ( ఎన్ పి ఆర్ డి ) జిల్లా అధ్యక్షులు కే ప్రభుత్వ స్వామి జిల్లా కార్యదర్శి మల్లెపు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ వికలాంగుల హక్కుల వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం బడ్జెట్ పత్రాలు దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని నరసింహాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిందని, 2025-26 బడ్జెట్లోనూ అదే రిపీట్ అయిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 రూ, 2,26,982 కోట్ల రెవెన్యూ వ్యయం బడ్జెట్లో 2016 ఆర్ పీడి చట్టం ప్రకారం బడ్జెట్లో వికలాంగులకు 5 శాతం అంటే 11,349,1, కోట్ల నిధులు కేటాయించాలన్నారు. కానీ వికలాంగుల అభివృద్ధి సంక్షేమానికి పైసా కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యాంసుందర్ రెడ్డి, మహిళా విభాగం కన్వీనర్ పి భాగ్యలక్ష్మి, కో కన్వీనర్ లక్ష్మి పాల్గొన్నారు.

## టిఫిన్ సెంటర్ ప్రారంభం

**వనపర్తి రూరల్** : వనపర్తి జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ పక్కన 29వ వార్డులో కి చెందిన సుమిత్ర, శ్రీశైలం నాయుడుల దంపతులు సంజన టిఫిన్ సెంటర్ ను నూతనంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన నూతన టిఫిన్ సెంటర్ ను ప్రారంభించారు.సందర్భంగా మాజీమంత్రి స్వయం ఉపాధి నేర్చుకున్న దంపతులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, మార్కెట్ డైరెక్టర్ విజయకుమార్, ప్రేమ్ నాథ్ రెడ్డి, పెద్ద ముక్కుల రవి, విజయ్, చిన్నారెడ్డి, కావాలి రవి, జోయబ్ హుస్సేన్, స్టార్ రహీం, ఆరిఫ్, నీల స్వామి, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదంపై కాంగ్రెస్ సంబరాలు

**పెబ్బేరు** : తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అసెంబ్లీ లో ఆమోదించిన ఎస్సీ, బీసీ రిజర్వేషన్ బిల్లులకు ఆమోదంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేశారు. జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పెబ్బేరు అంబేద్కర్ కు పూలమాలవేసి అక్కడినుంచి పాదయాత్రగా వచ్చి సుభాష్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనపర్తి శాసనసభ్యులు తుడి మెఘా రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకాలు చేశారు. సుదీర్ఘకాలం ఆయా వర్గాల ప్రజలు పోరాటాల ఫలితంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి బిల్లులు ఆమోదం చేయడం అభినందనీయమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్ పర్సన్ గౌని ప్రమోదిని, విజయవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అధికారికి ఇంకా అందలం ఎందుకు?

-బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

నవతెలంగాణ - వనపర్తి



సివిల్ సప్లయ్ శాఖలో ధాన్యం పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్న అవినీతి అధికారి కాశీ విశ్వనాథ్ ను ఇంకా ఎన్ని రోజులు అందలం ఎక్కిస్తారని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశీ విశ్వనాథ్ వనపర్తి డీఎస్ఓగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, జిల్లాలో దాదాపు 40 మిల్లులకు అర్హత ఉన్నా.. తప్పుడు సమాచారంతో పక్క జిల్లాలకు ధాన్యం కేటాయించారన్నారు. సస్పెండైన పాత డీఎం ఇర్ఫాన్, డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ తోడు దొంగల్లా దోపిడీ చేసి ఫిజికల్ వెరిఫికేషన్ పేరుతో వసూళ్లకు పాల్పడి...ఆపై వాటాలేసుకున్నారని మండిపడ్డారు. విద్యుత్ కనెక్షన్ లేని మిల్లులకు ధాన్యం కేటాయింపులు ఏ ప్రాతిపదికన కేటాయించారో చెప్పాలని, కెపాసిటీకి మించి డబ్బులు ఇచ్చిన వారికి సన్నధాన్యం, ఇవ్వని వారికి దొడ్డు ధాన్యం కేటాయింపులు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, పట్టణ అధ్యక్షులు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు ఆంజన్న యాదవ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, శేఖర్ గౌడ్, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 'వీధి కుక్కలు, కోతుల నుంచి కాపాడండి '

**వనపర్తి** : వనపర్తి జిల్లా కేంద్రంలోని వీధి వీధికి 30 నుండి 50 వరకు కుక్కలు సంచరిస్తూ చిన్న పిల్లల వెంట పడుతూ వారిని కరుస్తున్నాయని, ఇళ్లల్లోకి చొరబడి మహిళలపై దాడి చేస్తున్న కోతుల నుండి జిల్లా కేంద్ర ప్రజలను కాపాడాలని మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్లను అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ విన్నవించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్లను అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు కలిసి సమస్యను వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ సంఘం నాయకులు గౌనికడి యాదయ్య, బీఎస్పి టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 150 ఎకరాల రైతులకు బాట కల్పించాలి

నవతెలంగాణ- మదనాపురం

మదనాపురం మండలంలోని రామన్ పాడ్ రైల్వే గేటు పక్కల నుండి 150 ఎకరాల రైతులకు అధికారులు బాటను కల్పించాలని మాజీ జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం నాడు తిర్మలాయపల్లె రైతులతో కలిసి బాటను పరిశీలించిన ఆయన మాట్లాడారు.గతంలో రైతులకు ఉపయోగకరంగా ఉండే బాట ఇప్పుడు లేకపోవడంతో కిలోమీటర్ల మేర పిండి సంచులను మోసుకొని ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.ఇప్పుడు గేటును పట్టాలతో మూయడం వల్ల కోత దశకు వచ్చిన పంటలను కోసెందుకు ఎన్నో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు.అనంతరం కొన్నూర్ గ్రామ జంగాల బస్తీని సందర్శించి తాగునీటి సమస్యలపై మాట్లాడారు.మాజీ సిఎం కేసీఆర్ హయాంలో,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి కృషితో ప్రజల దాహార్తిని తీర్చిన మిషన్ భగీరథ నీరు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎందుకు నడవడం లేదన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి,కో ఆప్షన్ మాజీ సభ్యులు చాంద్ పాషా,మండల నాయకులు టికే కృష్ణ, రాంచందర్,రాములు, కొత్తపల్లి మాసన్న,ఆవుల బాలకృష్ణ,మనోజ్ కుమార్,రవి కుమార్,మురళి,గోవర్ధన్ రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఆర్యవైశ్య వైకుంఠ రథం గత కొన్ని రోజుల నుంచి రిపేరు ఉండటంతో దాతలు ఎవరు రాకపోవడంతో అది ఎందుకు నోచుకోక మూలకు పడి ఉన్న క్రమంలో వనపర్తి పట్టణానికి చెందిన వాసవి సప్లయర్స్ ఎదురుగా గల చిరు ద్వారక కిరాణా వ్యాపారి కాలూరు శ్రీనివాసులు శెట్టి ముందుకు వచ్చి ఆర్యవైశ్య సంఘ కన్వీనర్ పూరి బాలరాజుకు రిపేర్ నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో బిజెపి మాజీ అధ్యక్షులు బచ్చురాం కాంగ్రెస్ నాయకులు రాజకుమార్ శెట్టి ఆవోపటన అధ్యక్షులు కలకొండ శ్రీనివాసులు లభిశెట్టి అశోక్ తదితరులు ఉన్నారు.

## ప్రతి దివ్యాంగుడికి ప్రత్యేకమైన గుర్తింపు కార్డు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ - వనపర్తి

ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డు ఉండాలని ప్రభుత్వం యూడిఐడి ( యూనిక్ డిజేబుల్ ఐడి)ని అమల్లోకి తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో యూనిక్ డిజేబుల్ ఐడి అంశంపై ఎంపీడీవోలు, మీసేవ ఆపరేటర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డు ఉండాలని ప్రభుత్వం యూ డి ఐ డి ( యూనిక్ డిజేబుల్ ఐడి)ని అమల్లోకి తీసుకొచ్చిందని చెప్పారు. రానున్న రోజుల్లో యు డి ఐ డి పోర్టల్ ద్వారానే దివ్యాంగులకు ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు. యూ డి ఐ డి కార్డు కోసం దివ్యాంగులు ఆన్లైన్ (www.swavlambancard.gov.in) ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. ఆన్లైన్ లో అప్లై చేసి లాగిన్ చేసుకున్న తర్వాత స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా, వైద్యులు అసెస్మెంట్ చేయడానికి తేదీ నిర్ధారించడం జరుగుతుందన్నారు. వైద్యుల అసెస్మెంట్ పూర్తయిన తర్వాత దివ్యాంగులకు యూడిఐడి కార్డు పోస్ట్ ద్వారా ఇంటికి వస్తుందని చెప్పారు. గతంలో సదరం పోర్టల్ ద్వారా కేవలం 7 డిజేబులిటీస్ కి మాత్రమే అవకాశం ఉండేదని, ఇప్పుడు యూడిఐడి పోర్టల్ లో 21 డిజిబిలిటీస్ కి అవకాశం ఉందని చెప్పారు. దివ్యాంగులకు యూ డి ఐ డి అప్లై చేసే విషయంలో మీసేవ ఆపరేటర్లది కీలక పాత్రని, ఆన్లైన్లో అప్లై చేసే సమయంలో దివ్యాంగుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని చెప్పారు. ఫోన్ నెంబర్, ఇంటి అడ్రస్ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మీసేవ ఆపరేటర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి వో ఉమాదేవి, డిఎంహెచ్వో శ్రీనివాసులు, అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా కలెక్టర్ జన్మదిన వేడుకలు



**వనపర్తి** : కలెక్టర్ ఆదర్శ్ సురభి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి జిల్లాలోని ప్రముఖులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయగా సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులు, సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది కలక్టర్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**వనపర్తి** : వనపర్తి జిల్లా కేంద్రం పరిధిలోని నాలుగో వార్డుకు చెందిన బి.సత్తన్నకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.60 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును వనపర్తి ఎమ్మెల్యే తోడి మేఘారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం అంద జేశారు. ప్రభుత్వం ప్రతి లబ్దిదారుడుని ఆర్థిక అవసరాల రీత్యా ఆదుకొని గట్టెక్కి స్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వ యకర్త లక్కాకుల సతీష్, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వార్డు నాయకులు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు మన్నెంకొండ పాల్గొన్నారు.

## నూతన లెక్చరర్స్‌కు ఘన స్వాగతం

నవతెలంగాణ - వనపర్తి రూరల్

టీజీపీఎస్సీ ద్వారా సెలెక్ట్ కాబడి వనపర్తి జిల్లాకు అలర్ట్ అయినటువంటి 39 మంది నూతన జూనియర్ లెక్చరర్ లో 30 మంది వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులలో చేరినారు. కొత్తగా చేరినటువంటి జూనియర్ అధ్యాపకులకు పరిచయ మరియు స్వాగత కార్యక్రమాన్ని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎర్ర అంజయ్య ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అందరూ ప్రిన్సిపల్ లు హాజరయ్యారు. నూతన అధ్యాపకులు ఒకరు ఒకరు పరిచయం చేసుకొని వారి యొక్క వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డిఐఈఓ నూతన అధ్యాపకులకు గ్రీన్ పెన్ను బహుకరించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్య విధానాన్ని గురించి ఆయన వారికి వివరించారు. విద్యార్థులకు నిరంతరం అందుబాటులో ఉండి విద్యార్థులకు సబ్జెక్టులలో ఎప్పటికప్పుడు డౌట్ లను క్లియర్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లు వారి యొక్క అనుభవాలను తెలియజేస్తూ అధ్యాపకులను మోటివేట్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు నూతన అధ్యాపకులు వారి యొక్క సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కేజిబీవీలో ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ

నవ తెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలం కేజిబివిలోని పదవ తరగతి విద్యార్థినీలకు బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు మహేందర్ నాయుడు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు .ప్రవేట్ పాఠశాల కన్నా మెరుగైన విద్య అందిస్తున్నారన్నారు.మంచిగా చదివి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. బిసి పొలిటికల్ జేఏసి ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించే విధంగా పోరాటాలు చేశామని, అదేవిధంగా ముందు ముందు ఏ కార్యక్రమాలైన చేయటానికి బిసి పొలిటికల్ జేఏసీ ముందు ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బాలరాజ్, షేక్ అశోక్, చంద్రశేఖర్,రాజ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

## 23న సీపీఐ శత దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ - వనపర్తి

మార్చి నెల 23వ తేదీన సీపీఐ శత దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించనున్నామని, ఈ వేడుకలకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ కార్యకర్తలు సానుభూతిపరులు భారీగా హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విజయరాములు మాట్లాడారు. 1925 డిసెంబర్ 26వ తేదీన సిపిఐ పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ టౌన్ కార్యదర్శి రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి కళావతమ్మ, సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ శ్రీరాములు పృథ్వీనాదం లక్ష్మీనారాయణ వంశీ తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల** : వనపర్తి పట్టణంలో ఆదివారం రోజు నిర్వహించే సిపిఐ శత జయంతి ఉత్సవాలను విజయవంతము చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు అన్నారు. పరిధిలోని బొల్లారం గ్రామంలో శతాజయంతి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శివర్గ సభ్యురాలు కలవతమ్మ సిపిఐ మండల కార్యదర్శి వంకగోపాల్ మండల నాయకులు కురుమయ్య, కావలి తిరుపతయ్య శివ కురుమయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

నవతెలంగాణ - వీపనగండ్ల



మండల కేంద్రంలోని ఎమ్మార్సీ పాఠశాలలో శుక్రవారం మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎంఈఓ నరసింహ ప్రారంభం చేశారు. విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ప్రభుత్వం పీఎం శ్రీ వై పథకం కింద నిధులు మంజూరు చేసి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాయి లత పాఠశాల ఉపాధ్యాయ బృందం సిఆర్పి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
శనివారం | మార్చి 22, 2025 | www.navatelangana.com

## జీపీ కార్మికులు ఉగాది పండుగకు పస్తులేనా..!

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

గ్రామపంచాయతీ కార్మికులు ఉగాది పండుగకు పస్తులేనా అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ అన్నారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్ల రెండు నెల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం జూనియర్ అసిస్టెంట్ వెంకటస్వామికి అందించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు ఉగాదికి పస్తులేనా అని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులకు రెండునెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వేతనాలు రాకపోవడంతో కార్మికులు కడుపు మార్చుకొని రెండు నెలల నుంచి కాలం వెలదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు రెండు నెలల నుంచి వేతనాలు రాకుంటే వాళ్ళు ఎలా జీవిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటే ఇదేనా అని ప్రభుత్వం పై మండిపడ్డారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కాలయాపన చేస్తుందని ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి ఏరు దాటక ముందు ఓడ మల్లన్న ఏరు దాటాక బోడి మల్లన్న అనే చందంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. కార్మికుల హక్కులకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహించే తమ హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూని యన్ జిల్లా కోశాధికారి చిట్టెమ్మ, లక్ష్మి, దేవమ్మ ఈశ్వర్, నరసింహ, రజిత, దేవమ్మ, పద్మ, నాగమ్మ, కవిత, అలివేల, పాలెం దేవమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ఆలేరు విద్యార్థులు ఎన్నిక




నవతెలంగాణ- తెలకపల్లి

మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.మధుప్రియ, డి.రామ్‌చరణ్ అనే విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 23న హైదరాబాదులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నరహరి, పీడీ ఏ.బాలయ్య శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నస్థాయి నుంచే ఉన్నతమైన భావాలతో భావి భారత పౌరులుగా ఎదిగే విధంగా ఆలేరు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు విజయం సాధించే విధంగా ఉపాధ్యాయుల అందరి సహాయ సహకారాలు ఎంతగానో కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. అదేవిధంగా ప్రతి విద్యార్థినీ విద్యార్థి తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు బాగు కోసం ఎంతైనా శ్రమించి ప్రభుత్వ పాఠశాలకు పంపించే విధంగా తల్లిదండ్రులు గ్రామ ప్రజా ప్రతినిధులు యువజన సంఘాలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని ఆయన అభినందించారు.

## ఐదవ రోజుకు చేరుకున్న రిలే దీక్షలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఉన్న 13 ఎకరాల 39 గుంటల భూమిని ఇళ్ల స్థలాలకు కొనుగోలు చేశారు. నేటికీ పంపిణీ చేయలేదని ఆ భూమిని తక్షణమే పంపిణీ చేసి ఇళ్ల స్థలాలు లేనటువంటి వారిని ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం రిలే దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) నాయకులు ద్యారంగుల గోవిందు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన ఈ భూమికి అర్హులైనటువంటి వారు ఇళ్ల స్థలాలు లేనటువంటి వారు కుటుంబాలు పెరిగినటువంటి వారు కిరాయి ఇళ్లలో ఉన్నటువంటి వారు అనేకమంది ఉన్న ప్రభుత్వం పంపిణీ చేయడం లేదని ఆ భూమిని ఇళ్ల స్థలాల కోసం పంపిణీ చేసేంతవరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో దీక్షలు కొనసాగిస్తామని వారు అన్నారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని నిరుపేదలు కిరాయిండ్లలో ఉంటూ కిరాయిలు కట్టలేక దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. ఇళ్ల స్థలాల కోసం పట్టాలు వచ్చేంతవరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, దీనిపై ప్రభుత్వం ప్రభుత్వధికారులు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోసీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్, మండల నాయకులు ఎస్.హన్మంతు, తిమ్మస్వామి, బాలస్వామి, ఈశ్వర్, అనంతమ్మ దేవమ్మ, చిట్టెమ్మ, లక్ష్మి, రజిత, నరసింహ, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్లో.. పట్టు వదలక..

# అంతు చిక్కక..?

• కార్మికుల ఆచూకీ లక్ష్యంగా
• మరోసారి పునరావతం కాకుండా?..
• చర్చనీయమైన టన్నెల్ కార్మికులు

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలు రెస్క్యూ టీం సిబ్బంది పట్టు వదలని విక్రమార్కుల్లా తమ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని వారి శ్రమ వృధా కాకుండా లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయా గ్రామాల పట్టణాల ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. టెండల్ పనుల్లో భాగంగా గత 25 రోజులుగా తప్పిపోయిన కార్మికుల ఆచూకీ కోసం నిరంతరం కృషి చేస్తున్న సహాయక సిబ్బంది వారు కూడా క్షేమంగా ఉండాలని చర్చించుకుంటున్నారు. బురద మట్టి, ఆగని నీటి ప్రవాహం, తొలగని మట్టి దిబ్బలు ఈ పరిస్థితుల్లో కార్మికుల ఆచూకీ సాధ్యమేనా..? ఇన్ని రోజులుగా ఉన్నారా..? ఏమో పాపం అంటూ మరికొందరు విచారం వ్యక్తం చేస్తున్నారు. అయినా పట్టు వదలక జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తదితరులు నిరంతరం సహాయక బందాలను పర్యవేక్షిస్తూ పట్టువదలక శోధిస్తున్న సిబ్బందిని అభినందిస్తున్నారు. ఇన్ని రోజులుగా







శ్రమిస్తున్న ఇప్పటికీ అంతుచిక్కని సొరంగమైపోయింది కదా అంటూ వాపోతున్నారు. అంతు చిక్కని తప్పిపోయిన కార్మికుల కుటుంబాల వారికి తీరని వేదన ఎంతో కదా అంటూ విచారిస్తున్నారు. గతంలో ఇంతటి ప్రమాదాలు ఇలాంటివి జరగలేదని తామెప్పుడూ వినలేదని అనుకుంటున్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకునేందులో భాగంగానే ప్రస్తుతం సహాయక చర్యలను ముమ్మరంగా చేపడుతున్నారని భవిష్యత్తులో ఈ చర్యలు ఓరకంగా దోహద పడతాయని మరి కొందరు అభిప్రాయపడుతున్నారు. నిరంతరాయంగా నిబద్ధతతో కృషి చేస్తున్న సిబ్బందిని కలెక్టర్, వివిధ హోదాల మంత్రులు, ప్రభుత్వ సిబ్బంది అభినందించడం వారికి మరింత ప్రోత్సాహం కలిగించిన ట్లేదని భావిస్తున్నారు. సహాయక చర్యల్లో పాల్గొంటున్న ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి మైండ్స్ రెస్క్యూ, రైల్వే బృందం, హైడ్రా, ర్యాట్ మైనర్స్, సహాయక బృందాల పనితీరు బాగుందంటున్నారు. ఇది ఏమైనాప్పటికీ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ సహాయక చర్యలు విజయవంతమై కార్మికుల ఆచూకీ త్వరగా లభించాలని ఆయా గ్రామాల ప్రజలు, సామాజికవేత్తలు, విద్యావంతులు కోరుతున్నారు. మరోసారి ఇలాంటి సంఘటన చోటు చేసుకోకూడదని ఆశిద్దాం.

'ఏండ్లుగా ఎదురుచూపులు.. ఫ్లోరైడ్ నీటి బాధ తీరుతుందనీ.. ఎస్ ఎల్ బి సి ద్వారా తాగు నీరు సమస్య తీరుతుందని ఆ ప్రాంత ప్రజల చిరకాల నమ్మకం. ప్రస్తుత ప్రభుత్వ హామీ..! అందులో భాగంగానే ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులు పున ప్రారంభం అని అనుభవజ్ఞులు భావిస్తున్నది నిజం అంటున్నారు. ఏమైతేనేమి అభివద్ధిలో భాగమే కదా..? సొరంగంలో పనులు ముమ్మరమైన సమయంలో.. అనుకోని విపత్తు ఆటంక రూపంలో రానే వచ్చింది. అదే.. గత 22 రోజుల క్రితం సొరంగం కూలి ఎనిమిది మంది కార్మికులు చిక్కుకుపోయిన విషాద ఉదంతం. ఈ విషయమై గ్రామాల్లో ప్రజలు పాపం కార్మికులు అంటూ.. ప్రభుత్వం అధికారుల చర్యలు బాగు అంటూ చర్చించుకుంటున్న అంశం' నవ తెలంగాణలో..

నవతెలంగాణ-బల్మూరు




## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

• సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్,
కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

హమాలీల సమస్యలు పరిష్కరించాలని హైదరాబాదులో జరుగుతున్న ధర్నాకు వెళ్ళనీయకుండా ఉదయం 8గంటలకు అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హనుమంతు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలను అమలు చేయకుండా హక్కులని అడిగే నాయకులను అరెస్టు చేయడం సిగ్గు సిగ్గు సిగ్గు అన్నారు. కార్మిక కర్షక పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమాలు చేస్తున్న నాయకుల అరెస్టు చేస్తే ఉద్యమాలు ఆగవని అన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమాలు ఆగవాని ఆయన అన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపిక



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక అయినట్లు మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కల్వకుర్తిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర) మైదానంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్ పోటీలు నిర్వహించగా ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దకొత్తపల్లి విద్యార్థులు పాల్గొని పోటీలలో 100 మీటర్స్ పరుగు పందెంలో ఎం.లోకేష్, 9వ తరగతి, జి.రామ కృష్ణ, 8వ తరగతి, కిడ్స్ జాలిన్ త్రోకు టీ.శేఖర్ 9వ తరగతి, జావలిన్ త్రోకు, ఆర్.లోకేష్, 8వ తరగతి 400 పరువు పందెంలో గెలుపొందారని తెలిపారు. ఈ నెల 23న హైదరాబాద్ కొల్లూరు గాజీయం స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. వీరు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి గెలుపొంది జాతీయస్థాయికి ఎదగాలన్నారు. వీరికి కోచింగ్ ఇచ్చిన పీడీ.బాలసుబ్రమణ్యాన్ని, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# తొలిరోజు 'పది' పరీక్ష ప్రశాంతం

• విద్యార్థుల హాజరుశాతం 99.70శాతం
• పరీక్ష కేంద్రాలను తనిఖీ







నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తప్పిదాలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని డీఈఓ రమేష్ కుమార్ ఉదయం వైర్లెస్ సెట్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా శుక్రవారం తొలి రోజు ప్రశాంతంగా ముగిసిందని, నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 60 పరీక్ష కేంద్రాల్లో 10,557 మంది విద్యార్థులు నేటి టెస్ట్ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 10,528 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొలిరోజు 99.70శాతం మంది పరీక్ష రాశారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 29 మంది విద్యార్థులు నేటి పరీక్షకు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సీఎస్ఆర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాలను డీఈఓ. రమేష్ కుమార్‌తో కలిసి అదనపు కలెక్టర్ పి.అమరేందర్ తనిఖీ చేశారు.ప్రతీ గదికి తిరిగి విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను ఎగ్జామ్ సెంటర్‌లోకి అనుమతించొద్దని ఎగ్జామినర్లకు సూచించారు. పరీక్షలు ప్రశాంతంగా, సజావుగా జరిగేలా చూడాలన్నారు. పక్క వారితో మాట్లాడకుండా విద్యార్థులు ఎవరంతలో వారు పరీక్ష రాసేలా చూడాలని, కాపీయింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రంలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచిన, ఇతర సదుపాయాలను పరిశీలించారు. పట్టణంలో 7కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించినట్లు డీఈవో తెలిపారు. పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం జరిగిన తొలిరోజు మొదటి భాష పరీక్షా ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని డీఈఓ తెలిపారు. అమ్రాబాద్ మండలంలోని దోమల పెంట పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ పి.అమరేందర్, కల్వకుర్తి పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకురాలు ప్రాంతీయ విద్యా సంచాలకులు, పదో తరగతి పరీక్షల జిల్లా పరిశీలకురాలు విజయలక్ష్మి తనిఖీ చేశారని, 4 టీములతో పర్యవేక్షణాధికారులు జిల్లాలోని 37 పరీక్షా కేంద్రాలను తొలిరోజే తనిఖీ చేసి పదో తరగతి పరీక్షలను అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నట్లు డీఈఓ తెలిపారు. మొదటిరోజు పరీక్షలో ఎలాంటి మాల్ ప్రాక్టీసింగ్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. అంతకు ముందు ఉదయం 8గంటలకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని 18 పోలీస్ స్టేషన్‌లో పరిధిలోని 60పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ అధికారులకు పోలీస్ స్టేషన్ నుంచి ప్రశ్న పత్రాల తరలింపుతో పాటు పరీక్షల విధుల నిర్వహణ బాధ్యతలతో పాటు పరీక్షల అనంతరం జవాబు పత్రాలను అత్యంత జాగ్రత్తగా సీల్ చేసి ఎంపిక చేసిన పోస్ట్ ఆఫీస్‌లో అందజేసే వరకు అధికారులు పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు స్పష్టమైన ఆదేశాలను డీఈఓ జారీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పరీక్షలను అత్యంత జాగ్రత్తగా కొనసాగించాలని పలు సూచనలు సూచించారు. పరీక్షల నిర్వాహణలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, మండల విద్యాధికారులు శంకర్ నాయక్, భాస్కర్ రెడ్డి, చంద్రుడు నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సెక్షన్ క్లర్క్ సాయి, పవన్ తదితరులున్నారు.

**మహబూబ్‌నగర్ డెస్క్ :** నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా పది పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. తాడూరు మండల కేంద్రంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేయగా మొదటి సెంటర్ తాడూర్‌లో 229 మంది విద్యార్థులు రెండో సెంటర్ సిరసవాడలో 149 మంది విద్యార్థులు హాజరయ్యారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు జరగనున్నాయి. పదో తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద డీఈవో, ఎంఈఓ ఫోన్ నంబర్లు ఉంటాయని ఏదైనా సమస్య వస్తే వారి దృష్టికి తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. మొదటి రోజు ప్రశాంతంగా పరీక్ష ముగిసిందని విద్యా శాఖాధికారులు వెల్లడించారు.

**తిమ్మాజిపేట :** మొదటిరోజు 10వ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయని మండల విద్యాధికారి సత్యనారాయణ శెట్టి తెలిపారు. మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు రాయడానికి రెండు సెంటర్లు ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 240 మంది విద్యార్థులు, రెండవ సెంటర్ ఉర్దూ మీడియంలో 142 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.




## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-వెల్దండ

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీ కులాలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లులను ఏకగ్రవంగా ఆమోదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ఎల్లవేళలా కృషి చేసిందన్నారు. కార్యక్రమంలో తాలుకా సేవాదళ్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకట య్య గౌడ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, సేవా దళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శ్రీను ముది రాజ్, నాయకులు కృష్ణ ముదిరాజు, శ్రీనివాస్ యాదవ్, పోలె రాజు, గుద్దేటి నారాయణ, వెంకట్ నాయక్, తిరుపతి రెడ్డి, వెంకటయ్య ముదిరాజ్, కృపానందం, మల్లయ్య, రమేష్ గౌడ్, పర్వతాలు, వినోద్, గోపాల్ నాయక్, తార్‌సింగ్, లక్ష్మణ్ నాయక్, చందు నాయక్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ ధర్మేందర్ మాతృమూర్తి మృతి

• పరామర్శించిన మాజీ ఎంపీపీ




నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని జొన్నల బొగుడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ధర్మేందర్ మాతృమూర్తి ఆది గౌరమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతి చెందింది. విషయం తెలిసిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ శుక్రవారం జొన్నలబొగుడ గ్రామానికి వెళ్లి ఆది గౌరమ్మ పార్థివ దేహానికి పూలమాల వేస నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాని పరమార్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మన్ బాలస్వామి, దేవుని తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ వి.సత్యం, గంట్రావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, మాజీ ఎంపీటీసీ రవికుమార్, యాపట్ల మల్లయ్య, మాజీ ఎంపీటీసీ బద్య నాయక్, పలువురు కాంగ్రెస్ నాయకులున్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫోరం జాతీయ అధ్యక్షులు జెట్టి ధర్మరాజు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్ జొన్నలపాడు గ్రామానికి వెళ్లి ఆమె పార్థిక దేహంపై పూలమాలవేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోనాసి రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి పుట్టపాక రాము, కార్యదర్శి డీటీఓ రాష్ట్ర కార్యదర్శి కొంగర జానయ్య, పలువురు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు వారి అభివృద్ధికి ఖర్చు చేయాలి

• డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వారి అభివృద్ధి కోసం ఖర్చు చేయాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్ డిమాండ్ చేశారు. శుక్రవారం కొమ్ము భరత్ నాయకత్వంలో డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు ప్రతినిధి బృందం తాడూరు మండలం నాగదేవపల్లి, అంతారం, ఆకు నెల్లికుదురు, మేడిపూర్ గ్రామాలలో దళితవాడలను సందర్శించి వివక్షత రూపాలను, దళితవాడలో నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వాడలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస మౌలిక సదుపాయాలు మిషన్ భగీరథ వాటర్, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, లేకుండా దళితవాడలు స్మశానవాటికలు తలపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు దళిత వాళ్ళ అభివృద్ధి కోసం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను సక్రమంగా వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని, అలాగే వివక్షత అంటరానితన నిర్మూలనకు జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా నాయకులు కొమ్మ హనుమంతు, మేస్త్రి వెంకటయ్య, శ్రీశైలం, రాములు, లక్ష్మయ్య, ఎస్.కృష్ణ, బంగారయ్య, ఆంజనేయులు, వెంకటయ్య పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

• కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం లో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు మిద్దె రాములు అన్నారు. శుక్రవారం బిజినపల్లి మండల పరి ధిలోని బోయాపూర్ గ్రామంలో ఎస్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి రూ.10 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం 10ఏండ్ల కాలం పాటు రాష్ట్రాన్ని పాలించి గ్రామాల అభివృద్ధికి నోచుకోలేదని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి నేటి వరకు అన్ని రకాలుగా గ్రామాలను అభివృద్ధి పరుస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటస్వామి, సేవాదళ్ మండల అధ్యక్షులు, బోయపూర్ గ్రామ అధ్యక్షులు దాసర్ల సైదులు, కే.తిరుపతయ్య, మిద్దె మల్లేష్, ఆనందం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై శిక్షణ

**తిమ్మాజిపేట :** మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా అరికట్టడంపై వీవోఏలకు గ్రామ సంఘం అధ్యక్షులకు మానవ అక్రమ రవాణా అరికట్టడంపై ఏఎస్ఐ ప్రిస్కిల్లా శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా చట్టాలపైన, మానవ అక్రమ రవాణా అరికట్టుటకు ఎస్‌హెచ్‌జీ, గ్రామ సంఘం మీటింగ్‌లలో మహిళలందరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం బాలస్వామి, ఎమ్మెమ్మెస్ అధ్యక్షురాలు అమృతమ్మ కార్యదర్శి అనిత, సీసీలు నాగరాజు, యాదమ్మ, మంగమ్మ, వెంకటేశ్వరమ్మ తిరుపతమ్మ వీవోఏలు తదితరులు వున్నారు.

## గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం

**వెల్దండ :** మండల పరిధిలోని రాఘయిపల్లి గ్రామ సమీపంలో శ్రీశైలం -హైదరాబాద్ జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు వెల్దండ ఎస్సై కురుమూర్తి శుక్రవారం తెలిపారు. మహిళ వయస్సు దాదాపు 55-60ఏళ్ల ఉండొచ్చని ఆమె వంకాయ రంగు నైటీ ధరించిందనీ పేర్కొన్నారు. మహిళ మతిస్థిమితం సరిగా లేఖ భిక్షాటన చేస్తూ తిరుగుతున్నట్టు ఆనవాళ్లు గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు. మహిళను ఎవరైనా గుర్తుపడితే వెల్దండ ఎస్సై 8712657756, పోలీస్ స్టేషన్ నెంబర్ 8712661808, సీఐ వెల్దండ నెంబర్ 8712657755 లకు ఫోన్ చేసి సమాచారం తెలపాలని కోరారు.

# సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం

• కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకమని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు అన్నారు. శుక్రవారం బిజినేపల్లి మండలంలోని పాలెం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ, పీజీ అటానమస్ కళాశాల విభాగం ఆధ్వర్యంలో భిన్న రుచుల సమ్మేళనంతో కూడిన ఫుడ్ ఫెస్టివల్ 2025 ను నిర్వహించారు. విద్యార్థినులే స్వయంగా రకరకాల వంటలతో పాటు చిరుతిళ్లను తయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫెస్టివల్‌లో తెలంగాణ వంటకాలైన పులిహోరా, కొబ్బరి లడ్డు, రవ్వలడ్డూ, సున్నుండలు, జొన్నరొట్టెలు, జొన్న పరోట, మునగకాయ పప్పు వంటి సంప్రదాయ వంటకాలతో పాటు కాకినాడ మడత కాజా, మటన్, వెజ్ బిర్యానీ, ఉగాది పచ్చడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రస్తుత కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హానిచేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడుతుందో విద్యార్థినులు వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాములు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకమన్నారు. విద్యార్థినులు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను ఆహార పదార్థాల ప్రాధాన్యత గురించి తెలియజేయడానికి ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాస్, అధ్యాపక బృందం డాక్టర్ సుష్మ, డాక్టర్ నాగరాజు, శివ, డాక్టర్ రాధా కుమారి, డాక్టర్ నాగలింగం, డాక్టర్ స్వప్న, వెంకటయ్య, రమేష్, యాదగిరి, మహేశ్వర్, జి.మనోజ్ కుమార్, ప్రకాష్ బాబు, ప్రవలిత, రమ్య, సీనియర్ అసిస్టెంట్ కవిత, అధ్యాపకేతర బృందం అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నాగేష్ తదితరులు ఉన్నారు.

# మత్స్యకారుల ముందస్తు అరెస్టు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

మత్స్యకారులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని మత్స్యకార సంఘం నాయకులు అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మత్స్యకారుల సంక్షేమం కోసం నిధులు కేటాయించకపోవడంపై మత్స్యకారులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. అందులో భాగంగా బిజినపల్లి మండల మత్స్యకారులను బిజినపల్లి పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వివిధ గ్రామాలకు చెందిన మత్స్యకార సంఘం ముఖ్య నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా



మత్స్యకార నాయకులు మాట్లాడుతూ మత్స్యకారులను బీసీ-డీ నుంచి బీసీ-ఏకు చేర్చాలని మత్స్యకార సంఘం నాయకులు తుమ్మలల్లోజి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం జిల్లా డైరెక్టర్ ముస్కూరి బంగారయ్య, వివిధ గ్రామాల మత్స్యకార నాయకులు తదితరులున్నారు.

**మహబూబ్‌నగర్ డెస్క్ :** అక్రమ అరెస్టులు ప్రభుత్వానికి మంచిది కాదని తాడూర్ మండలం మత్స్యకారులు సంఘం నాయకులు శ్రీనివాసులు తిరుప్పయ్య అన్నారు. బీసీ-ఏలో చేర్చే వరకు మా ఉద్యమం అరెస్టులతో ఆపలేరని హెచ్చరించారు. అరెస్టునా వారిలో శంకర్, శ్రీను తదితరులున్నారు.

## అక్రమ అరెస్టులను ఖండించండి : సీఐటీయూ



నవతెలంగాణ - నారాయణపేట

తెలంగాణ రాష్ట్రంలో బిల్డింగ్ కార్మికులు, బీడీ కార్మికులు, ట్రాన్స్పోర్ట్, హమాలీ, సెక్యూరిటీ గార్డ్స్ తదితర అసంఘ టిత రంగా కార్మికుల సమస్యలు పరిష్క రించాలని శుక్రవారం సీఐటీయూ ఆధ్వ ర్యంలో హైదరాబాదులో మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.వెంకట్రామ రెడ్డి, జిల్లా కార్యదర్శి బాల్ రామ్ అన్నారు. ఈ మహా ధర్నాను అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎక్కడికక్కడే సీఐటీయూ నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ల లో నిర్బంధించడం నిరం కుశ పాలనకు నిదర్శనమని విమర్శించారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గ సమస్యలు పరిష్కరించకుండా కార్మిక నేతలను అరెస్టు చేయడం దారుణమని విమర్శించారు. శుక్రవారం ఉద యమే నారాయణపేటలో సీఐటీయూ జిల్లా అధ్య క్షులు జీ.వెంకట్రామ రెడ్డి జిల్లా కార్యదర్శి బాల్ రాం, దామరగిద్దలో నాయకుడు జోషిని అరెస్టు చేసి సంబంధిత పోలీస్ స్టేషన్‌లకు తరలించడం దారణమన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక నేతలను అరెస్ట్ పైన ప్రభుత్వం దృష్టి పెట్టడం కంటే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నాయకులను వదిలిపెట్టారు.

## పంట నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ. వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

భూగర్భ జలాలు అడుగంటి పంటలు నష్టపోతున్న రైతాంగానికి ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జీ వెంకట్రాంరెడ్డి కోరారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని నిల్‌గుర్తి గ్రా మంలోని భాస్కర్, అశోక్, శివ రైతుల వరి పంట పొలాలను పరిశీలిం చారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో రబీలో వేసుకున్న పంటలు భూగర్భ జలాలు అడుగంటడం తో తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. రైతులు ఈ రబీలో బోరు కింద మూడు ఎకరాలు సాగు చేసుకోగా భూగర్భ జలాలు అడుగంటడంతో నీరు లేక ఎండిపోతున్న పరిస్థితి ఎకరా వరి పంట సాగుకు దాదాపు రూ.30 వేల పైగా ఇప్పటికే రైతులు పెట్టుబడి పెట్టారన్నారు. జిల్లాలో పంటలు ఎండు తున్న రైతుల భూములను నమోదు చేసి పరిహారం అందే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.25 వేల చొప్పున రైతాంగానికి పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. నీళ్ల బోర్ల నుంచి సరిగా రావడం లేదని, వరి సాగు చేసుకున్న రైతులకు 30 శాతం నుంచి 40శాతం వరకు వరి పంట చేతికి రాని పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కరెంటు ఉన్న బోర్ల నుంచి నీరు లేక పంటలకు మీరు అందక ఎండిపోయే పరిస్థితి దాపురించిందని పేర్కొన్నారు. నిల్ గుర్తి గ్రామంలో దాదాపు 40 శాతం వరకు వరి పంటలు ఎండిపోయాయని పేర్కొన్నారు. ఈ పంటల పరిశీలన కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కన్వీనర్ బీ నారాయణ, రైతు సంఘం నాయకులు శంకర్ ,సీపీఐ(ఎం) గ్రామ నాయకులు ఎం. అంజప్ప, రైతులు భాస్కర్, అశోక్, శివ పాల్గొన్నారు.

## నేటి ధర్నాను జయప్రదం చేయండి

- టీయూసీఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కిరణ్



నవ తెలంగాణ - మక్తల్

ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు కనీస వేతనాల జీవోలను గెజిట్ ముద్రిం చాలని, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 22న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ కార్మిక వర్గాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసంఘటిత కార్మిక వర్గం కోటి మందికి పైగా ఉన్నారని, నేడు రాష్ట్రంలో పెరిగిపోతున్న ధరలతో, చాలీచాలని జీతాలతో సతమతమవుతున్నారని అన్నారు. 2021లో కేసీఆర్ ప్రభుత్వం ఐదు కనీస వేతనాల జీవోలను ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చారని, కనీస వేతనాల సలహా మండలిలోని పభుత్వము, యాజమాన్యం, కార్మిక సంఘాల ప్రతినిధుల మధ్య జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం కనీస వేతనాల జీవోలను ఫైనల్ చేశారని, అట్టి జీవోలను ప్రభుత్వం గెజిట్ చేయలేదన్నారు. 2021 జూన్ లో విడుదల చేసిన జీవోలను నేటికీ గెజిట్ ముద్రించకపోవడం దుర్మార్గం అన్నారు. నాటి బీఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం దొందూ దొందే అన్న చందంగా పరిస్థితి ఉందన్నారు. 2021 లో విడుదల చేసిన 5 జీవోలలో జీవో నెంబర్ 21 సెక్యూరిటీ సర్వీసెస్, జీవో నెంబర్ 22 రోడ్, బిల్డింగ్ వర్కర్స్, జీవో నెంబర్ 23 స్టోర్ బ్రేకింగ్ వర్కర్స్, జీవో నెంబర్ 24 కన్స్ట్రక్షన్స్ అండ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్ వర్కర్స్, జీవో నెంబర్ 25 ప్రైవేట్ మోటార్ వర్కర్ ఈ ఐదు జీవోలలో కనీస బేసిక్ వేతనం రూ.18 వేలుగా నిర్ధారించారన్నారు. నాటి నుంచి వీడిఏ పాయింట్లు కలుపుకుంటే ప్రస్తుతం అది రూ.22 వేలవుతుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేయాలని డిమాండ్ చేశారు. నిర్లక్ష్యం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. ఫైనల్ నోటిఫికేషన్ ఇచ్చిన ఐదు జీవోలను గెజిట్ చేయాలని డిమాండ్ చేస్తూ అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 22న హైదరాబాదులో ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాలో అన్ని రంగాల కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుదాఘాతంతో యువకుడి మృతి




నవతెలంగాణ - మక్తల్

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, లోపంతో ఓ నిండు ప్రాణం బలైన ఘటన మక్తల్ మండలం కర్ని సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళ్తే.. మక్తల్ మున్సిపాలిటీలోని చందాపూర్ గ్రామానికి చెందిన ప్రైవేట్ విద్యుత్ కాంట్రాక్టర్ చిన్న వెంకటేష్ మక్తల్ మండలం కర్ని సబ్టేషన్ పరిధిలోని పర్మన్ దొడ్డి గ్రామంలో రైతు వ్యవసాయ పొలానికి నూతన ట్రాన్స్ ఫార్మర్ కలెక్షన్ కోసం శుక్రవారం అదే గ్రామానికి చెందిన కూలీలతో విద్యుత్ పనులు చేయిస్తున్నారు. విద్యుత్ పనుల కోసం లైన్ ఆఫ్ చేయాలని కర్ని సబ్టేషన్ లైన్మెన్ నితిన్ ఎల్సీ కోరారు. లైన్మెన్ ఎల్సీ ఇచ్చి తన సొంత పనులపై బయటకు వెళ్లిపోయారు. సబ్ స్టేషన్లో ఆపరేటర్ లక్ష్మప్పకు ఎల్సీకి సంబం ధించి ఎలాంటి సమాచారం లేకపోవడంతో లైన్‌ను ప్రారంభించాడు. దీంతో కర్ని సబ్ స్టేషన్ పరిధిలో స్తంభంపైకి ఎక్కి విద్యుత్ పనులు చేస్తున్న చందా పూర్ గ్రామానికి చెందిన మహేష్ (21) కి విద్యుత్ షాక్ తగిలి అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. విద్యుత్ సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఒక నిండు ప్రాణం పోయిందని మహేశ్ కుటుంబసభ్యులు బోరున విలపించారు. విద్యుత్ పనులు నడుస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసి సబ్ స్టేషన్ దగ్గరే ఉండాల్సిన లైన్మెన్, తన విధుల పట్ల నిర్లక్ష్యం వహించి, సబ్ స్టేషన్ వద్ద ఉండకుండా వెళ్లిపోవడం, అక్కడున్న సిబ్బంది లక్ష్మప్ప విద్యుత్ సరఫరాను ప్రారంభించడంతోనే మహేష్ మృత్యువాత పడ్డాడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సబ్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరును పర్య వేక్షించాల్సిన అధికారులు సైతం నిర్లక్ష్యంగా ఉండటంవల్లే ఇలా జరుగు తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేష్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## భగత్ సింగ్ 94వ వర్ధంతిని నిర్వహిద్దాం

- పీవైఎల్, పీడీఎస్‌యూ నాయకులు




నవతెలంగాణ - నారాయణపేట

ట్రంప్ దురహంకారానికి, మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94 వ వర్ధంతి ని విస్తృతంగా నిర్వహిద్దాం అని పీవైఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కె. కాశీనాథ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజగురు, సుఖదేవ్ ల జీవిత చరిత్ర మీద సదస్సు నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుల ర్పించారు. ఈ సదస్సుకు పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ అధ్య క్షత వహించగా పీవైఎల్ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కె.కాశీనాథ్ , పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా నాయకులు గణేష్, నందిని, లక్ష్మి సురేష్, సాగర్, రాజు, గణేష్, మహిపాల్, మహేష్, హర్షవర్ధన్ ,రాకేష్ ,జె.మల్లేష్ ,గణేష్ ,సుప్రియ ,నందిని, కావేరి ,మంజుల ,మీనాక్షి , కవిత , రాహుల్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ - నారాయణ పేట

నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ (గ్రౌండ్ ) ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేసి పదో తరగతి పరీక్ష సరళని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తొలి రోజు శుక్రవారం పరీక్షకు వచ్చిన విద్యార్థుల శాతం ఎంత అని పరీక్షా కేంద్రం సీ ఎస్ విశ్వనాథ్ ను అడిగగా వంద శాతం నమోదు ఉందని కలెక్టర్ కు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు.

**పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు..**

పదవ తరగతి పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా పరిధిలోని వివిధ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 200 మీటర్ల వరకు ప్రజలు ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్ష మొదలు నుండి పూర్తయి పేపర్లు రిటన్ వెళ్లే వరకు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని సూచించారు.

### ఓటర్ జాబితా రూపకల్పన, నవీకరణకు..

# రాజకీయ పార్టీలు సహకరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - నారాయణపేట

ఓటర్ జాబితా రూపకల్పన, నవీకరణ కు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదీ అని కలెక్టర్ తెలిపారు. గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 20 వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు నారాయణపేట నియోజకవర్గంలో ఫారం 6 ద్వారా 1294 దరఖాస్తులు రాగా 1068 విచారణ పూర్తి చేశారని, 48 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 169 రాగా 141విచారణ జరిగిందని 8 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పునకు1529 దరకాస్తులు వచ్చాయని వాటిలో 1359 విచారణ పూర్తి కాగా 71 పెండింగ్ ఉన్నాయన్నారు. మిగతావి తిరస్కరణకు గురయ్యాయని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షా లెమ్ తెలిపారు. మక్తల్ నియోజక వర్గంలో ఫారం 6 ద్వారా 1690 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు1269విచారణ పూర్తి కాగా 147 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఫారం7 ద్వారా 332 దరఖాస్తులు రాగా,233 విచారణ పూర్తికాగా, 26 పెండింగ్ లో ఉన్నాయని, అలాగే చిరునామా మార్పు కోసం 1908 దరఖాస్తులు రాగా, 1625 విచారణ పూర్తికాగా,156 పెండింగ్‌లో ఉన్నాయని, మిగతావి తిరస్కరణకు గురయ్యాయని వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా తయారు కు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఎజెంట్లను నియమించి జాబితా అందచేయాలని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ తదుపరి మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటోగా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా సహకరించాలని కోరారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి, ప్రతి అర్హుడు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రామచంద్ర నాయక్, డీటీ బాల్ రాజ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అఖిల ప్రసన్న, రాణి దేవి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు సుదర్శన్ రెడ్డి, పోషల్ వినోద్, సలీం, జీ.వెంకట్రామరెడ్డి, అశోక్, అజయ్, వెంకటేష్, తాహిర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లకు రూ.26 వేల వేతనం ఇవ్వాలి

- ఆశావర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం.బాలమణి


నారాయణపేటలో..


ఊట్కూర్‌లో..

నవతెలంగాణ - నారాయణపేట

దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని రెగ్యుల రైజ్ చేసి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రు. 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని నారాయణపేట జిల్లా ఆశా యూనియన్ అధ్యక్షురాలు ఎం.బాలమణి డిమాండ్ చేశారు.శుక్రవారం నారాయణపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందర ప్లే కార్డులు పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎం.బాలమణి మాట్లాడుతూ ఆశా వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపుమేరకు నిరసన చేస్తున్నట్లు తెలిపారు. 45వ, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం పెన్షన్ సామాజిక భద్రత ప్రయోజనాలను ఆశా కార్యకర్తలకు కల్పించాలన్నారు. కరోన కట్టడి లో ఆశాకార్యకర్తలకు తగిన రక్షణ కవచాలు లేకున్నా తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ ప్రజల ప్రాణాలను కాపాడారన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆశా కార్యకర్తలను గ్లోబల్ లీడర్‌గా గుర్తించిందన్నారు. జాతీయ ఆరోగ్యం మిషన్ పరిధిలో దేశ వ్యాప్త 10 లక్షలు 9 వేల మంది ఆశావర్కర్లు పనిచేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం జాతీయ ఆరోగ్య మిషన్ ను శాశ్వత ఆరోగ్య కార్యక్రమం పథకంగా మార్చాలని డిమాండ్ చేశారు . దేశ వ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులను అమలులోకి తీసుకురావాలన్నారు. వేతనంతో కూడు కున్న ప్రసూతి సెలవులు 20 రోజుల క్యాజువల్ లీవులు వైద్య సెలవులు అమలు చేయాలన్నారు. సీనియార్టీ ప్రకారం ఆశాలను ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు సగరి కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు భాగ్యమ్మ, రేణుక, పార్వతి, రాధిక, సునీత, అనురాధ, లలిత పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఊట్కూర్

కేంద్ర ప్రభుత్వం ఆశావర్కర్లను మూడవ తరగతి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీ హెచ్ సీలో డాక్టర్ సంతోషికు వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశావర్కర్స్ యూనియన్ అఖిలభారత కమిటీ పిలుపులో భాగంగా వైద్య అధికారికి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పీఎఫ్ , ఈ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. 45. 46.వ ఐ ఎల్ సి సిఫారసుల ప్రకారం ఆశాలకు కేంద్ర ప్రభుత్వం పెన్షన్ తదితర సామాజిక భద్రత ప్రయోజనాలు కల్పించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య సేవల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్రం వెంటనే ఉపసరించుకోవాలని, ఆశాలను కార్మిక చట్టం పరిధిలోకి తీసుకుని రావాలన్నారు. ఈ పార్లమెంట్ బడ్జెట్లో ఆశావర్కర్లను ఎన్ హెచ్ ఎం బడ్జెట్ పెంచాలన్నారు. అన్ని పీహెచ్ సీ యూ పీ హెచ్ సీ జిల్లా రాష్ట్ర ఆస్పత్రిలలో ఆశాలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు విధుల నిర్వహణ కోసం స్కూటర్ ఇవ్వాలని, ప్రయాణ ఖర్చులు కేంద్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు.సీనియార్టీ ప్రకారం ఆశాలను ఏఎన్ఎంలుగా ప్రమోషన్ సౌకర్యం కల్పించాలన్నారు.

నవతెలంగాణ - మక్తల్

దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని రెగ్యులరైజ్ చేసి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ. 26 వేలు నిర్ణయించి అమలు చేయాలని నారాయణపేట జిల్లా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ , కర్ని పీహెచ్‌సీ అధ్యక్షురాలు యశోద, ఇందిరా, అమీనా బేగం డిమాండ్ చేశారు. శుక్రవారం మక్తల్ మండలంలోని కర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ప్లకార్డ్‌లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. ఆశా వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏడబ్ల్యూఎఫ్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఆందోళనలు చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్ఎం)ను శాశ్వత ఆరోగ్య కార్యక్రమం పథకంగా మార్చాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులను అమలులోకి తీసుకురావాలన్నారు. వేతనంతో కూడుకున్న ప్రసూతి సెలవులు 20 రోజుల క్యాజువల్ లీవ్‌లు, వైద్య సెలవులు అమలు చేయాలన్నారు. సీనియార్టీ ప్రకారం ఆశా వర్కర్లను ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి తిరుపతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు అనిత, సుజాత,, అనురాధ, యు సావిత్రమ్మ, రాజేశ్వరి, ఆశ కళావతి, పుష్ప , రవీంద్రమ్మ పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ధన్వాడ

దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని రెగ్యులరైజ్ చేసి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని మరికల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆశా యూనియన్ నాయకులు దర్మోని జ్యోతి డిమాండ్ చేశారు. శుక్రవారం ధన్వాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రసం గించారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం పెన్షన్ సామాజిక భద్రత ప్రయోజనాలను ఆశా కార్యకర్తలు కల్పించాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు విజయ లక్ష్మి, శాంతి, అనురాధ, చంద్రకళ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



మక్తల్‌లో..


ధన్వాడలో,,

## భార్యను హత్య చేసిన భర్త అరెస్ట్ : డీఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్యానాయక్ తండాలో భార్యను హత్య చేసిన నిందితుడు భర్తను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందని డీఎస్పీ నల్లపు లింగయ్య తెలిపారు. శుక్రవారం ఏర్పాటు విలేకరుల సమావేశంలో నిందితుడి వివరాలు వెల్లడించారు. నారాయణపేట మండల, పరిధిలోని రెడ్యానాయక్ తండాలో 20.03.2025న జరిగిన హత్యకు సంబంధించిన నిందితుడు వినోద్ నాయక్ తండ్రి శంకర్ నాయక్ వయస్సు 20 సంవత్సరాలు నిందితుడి మేనమామ కూతురు అయిన శారు రాథోడ్ తండ్రి లోక్య నాయక్ వయస్సు 20 సంవత్సరాలు మీది తండాకు చెందిన అమ్మాయితో దాదాపు రెండు నెలల క్రితం తేదీ 21.01.2025న పెద్దలు వివాహం చేశారు. నిందితుడికి శారు రాథోడ్ తో పెళ్లి ఇష్టం లేదు. తన తల్లి అన్న కూతురు కనుక వద్దు అని ఎదురు చెప్పకుండా పెళ్లి చేసుకున్నాడు. అప్పడి నుంచి ఇద్దరు దూరంగానే ఉంటున్నారని, నిందితుడికి వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని ఆలోచన మనసులో బలంగా ఉండేదని, ఎలాగైనా శారు రాథోడ్‌ని అడ్డు తొలగించుకొని వేరే అమ్మయిని పెళ్లి చేసుకోవాలని 19.03.2025న రాత్రి అందాజ 8 గంటల సమయంలో నిందితుడు తన భార్య శారురాథోడ్‌తో ఎలాంటి కారణం లేకుండా గొడవ పెట్టుకొని, ఆమెను కొట్టినట్లు తెలిపారు. తర్వాత నిందితున్ని తల్లిదండ్రులు వచ్చి ఎందుకు గొడవ పెట్టుకొని కొడుతున్నావు అని అడుగగా, నిందితుడు ఇంట్లో నుంచి బయటకి వెళ్ళిపోయాడు. తర్వాత అదే రోజు రాత్రి 10 గం. సమయంలో నిందితుడు తిరిగి ఇంటికి వచ్చి, ఎలాగైన తన భార్యను చంపాలనే ఉద్దేశ్యంతో తన భార్యతో మళ్లీ గొడవ పెట్టుకొని, ముందే వేసుకొన్న పథకం ప్రకారం ఆమె గొంతును తన రెండు చేతులతో గట్టిగ నొక్కగా ఊరిపి ఆడక కొద్ది సేపు తర్వాత ఆమె చనిపోయింది. ఇట్టి నేరం తన మీధకు రాకుండా ఆమె చనిపోయిన తరవాత చీరతో ఉరివేసుకోన్నట్లు నమ్మించడానికి, ఎదో పురుగుల మందు తాగి మరణించిందని నమ్మించడానికి ప్రయత్నం చేశాడని తెలిపారు. అది కుదరక పోవడం తో అక్కడినుండి పారిపోయాడు. నిందితుడు శుక్రవారం నారాయణపేట పట్టణంలో బారంబావి దగ్గర ఉండగా అతని అదుపులోకి తీసుకొని మృతురాలిని చంపడానికి ఉపయోగించిన చీరను స్వాధీనం చేసుకొని నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. ఈ కేసు ఇన్వెస్టిగేషన్ ఇన్చార్జ్ ఆఫీసర్ మరికల్ సీఐ రాజేందర్ రెడ్డిని, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ని, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

## లేటుతో పదవ తరగతి పరీక్షకు దూరం



నవ తెలంగాణ - ఊట్కూర్

పదవ తరగతి విద్యార్థి పరీక్ష కేంద్రానికి దాదాపు 20 నిమిషాలు లేటు రావడంతో పరీక్షకు దూరమైన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఊట్కూర్ మండల కేంద్రంలోని పెద్ద పీర్ల గడ్డ ప్రాంతానికి చెందిన మాసూం ఖాజాబీ కుమా రుడైన ఉమేర్ 10వ తరగతి పరీక్ష రాయడానికి పరీక్ష సెంటర్‌కు వెళ్లాడు. దాదాపు 20 నిమిషాలు ఆలస్యమైందని గేట్ బయటనే అధికారులు విద్యార్థికి వెనక్కి పంపించారు. చేసేదేమీలేక విద్యార్థి తిరిగి ఇంటికి వెళ్లిపోయాడు.

## దరఖాస్తు చేసుకోండి

నవ తెలంగాణ - నారాయణపేట

మే 19 వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తులు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా అర్హులైన ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం అందిస్తున్న ఆర్థిక సహాయం కోసం నారాయణపేట జిల్లాకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ కులాల అభివృద్ధి అధికారి కె.ఉమాపతి కోరారు. రిజిస్ట్రేషన్ కోసం మే19 వరకు http:// telangana e-pass.egg.giv.in ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అమెరికా, కెనడా, జర్మనీ, ఫ్రాన్స్, యూకే, సింగపూర్, జపాన్, దక్షిణ కొరియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఉన్నత చదువులకోసం వెళ్లె వారికి ఎస్సి డెవలప్ మెంట్ డిపార్ట్ మెంట్ రూ.20 లక్షల స్కాలర్షిప్ గ్రాంట్ ను మంజూరి చేస్తుందని చెప్పారు. ధరకాస్తు చేసుకునేందుకు విద్యార్థులు కనీసం 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, స్కాలర్షిప్ కు చేసుకునే వారి కుటుంబ ఆదాయం ఏడాదికి రూ. 5 లక్షల లోపు ఉండాలని, ఒక కుటుంబం నుంచి ఒకరు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశముంటుందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వన్ - వే ఎకనామిక్ విమాన టికెట్, వీసా ఛార్జీలు అందచేస్తారని పేర్కొన్నారు. మే 19 వరకు %http:// telangana e-pass.egg.giv.in% వెబ్ సైట్‌లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

## పరీక్షల కేంద్రాల వద్ద బందోబస్తు

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో గురుకుల పాఠశాల, జడ్పీహెచ్ఎస్ హైస్కు, పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై రాములు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష కేంద్రం వద్ద 200 మీటర్ల వరకు ప్రజలు ఎవరు గుంపులు గుంపులుగా ఉండకుండా చూడాలని, పరీక్ష మొదలు నుంచి పూర్తయి పేపర్లు రిటన్ వెళ్లే వరకు అప్రమత్తంగా ఉండాలని పరీక్ష కేంద్రాల వద్ద పికెటింగ్ చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

## కంటివైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ - మక్తల్

మక్తల్ మండలంలోని మంతన్ గౌడ్ గ్రామంలో గ్రామపంచాయతీ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జీ.లక్ష్మారెడ్డి , మాజీ జెడ్పీటీసీ సభ్యులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బీ. గణేష్ కుమార్ ,ఆంజనేయులు గౌడ్, మక్తల్ పట్టణ మాజీ ఉపసర్పంచ్ కట్ట సురేష్ కుమార్ గుప్తా శుక్రవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే సహకారంతో రామ్‌రెడ్డి లయన్స్ ఆస్పత్రి వారి సౌజన్యంతో వాకిటి శ్రీహరన్న సేవా సమితి ఆధ్వర్యంలో మక్తల్ మండలం మంతన్‌గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమన్వయంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో దాదాపు 120 మందికిపైగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 52మందికి పైగా కంటి పొరల సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారిని ఆపరేషన్ నిమిత్తం మహబూబ్‌నగర్ రామ్‌రెడ్డి లయన్స్ ఆస్పత్రికి ప్రత్యేక వాహనంలో తరలించారు. ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నియోజకవర్గంలో ప్రతి మండలంలో కంటి వైద్య శిబిరాలతో పాటు ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించడంలో ఎమ్మెల్యే సహకారం పట్ల మంతన్‌గౌడ్ గ్రామస్తులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం పరుచుకోవాలని కోరారు. కంటి చూపు లోపం ఉన్నవారికి వయోవృద్ధులైన వారికి మొదటి ప్రాధాన్యత కల్పి స్తూ కంటి ఆపరేషన్ తో పాటు ఉచితంగా మందులు, అద్దాలను అందిం చడం జరుగుతుందని తెలిపారు.ఈ శిబిరం ఏర్పాటు చేసి విజయవంతం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరన్న సేవా సమితి బృందాన్ని, శిబిరానికి సహక రించిన రామ్ రెడ్డి లయన్స్ వైద్య నిపుణులు శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, సత్యంగౌడ్, , అచ్యుతానంద పంచాయతీ సెక్రెటరీ , పంచాయతీ వర్కర్స్ కాంగ్రెస్ పార్టీ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణయ్య గౌడ్ , రాజారెడ్డి, చందర్, కృష్ణ , నర్సింలు , సాదిక్ డబ్బా సువన, కురుమన్న రామ్ రెడ్డి , శ్రీహరన్న సేవా సమితి సభ్యులు ఏ. రవికుమార్, నూరుద్దీన్, హుస ముద్దీన్, బోయ నరసింహ, మక్తల్ మండలంలోని మంతన్ గౌడ్ గ్రామంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యాయ విజ్ఞాన సదస్సు



ఊట్కూర్ : మండల పరిధిలోని ఓబ్లా పూర్ పగిడి మారి గ్రామాలలో శుక్రవారం జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు లో పబ్లిక్ ప్రాసి క్యూటర్. సురేష్ కుమార్ మాట్లా డుతూ రైతు చట్టాలను తెలుసుకోవాలని, వస్తు వులు కొన్నప్పుడు రసీదు తీసుకొని భద్రంగా ఉం చాలని సూచించారు. లీగల్ ఎయిడ్ డిఫెన్సీస్ కౌన్సిల్ లక్ష్మీ పతి గౌడ్ మాట్లా డుతూ కోర్ట్ లో ఉచితంగా న్యాయ సలహాలు పొం దడానికి 15100 కి ఫోన్ చేసి వివరాలు చెప్పాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ బీసీ లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు . అత్యవసర పరిస్థితుల్లో 100 కి ఫోన్‌చేసి పోలీసు సహకారం పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో . పి పి సురేష్ కుమార్ లీగల్ ఎయి డ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు లక్ష్మిపతి గౌడ్. పారా లీగల్ వాలంటీర్లు. కే. నారాయణ అన్నమ్మా సుకన్య భాగ్య రేఖ గ్రామ స్తులు వెంకటేష్‌గౌడ్ హన్మం తు, అంగ న్వాడీ కార్యర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ విద్యకు అక్కల ప్రియాంక ఎంపిక



నవతెలంగాణ - జోగులంబ గద్వాల

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సహాయ సహకారంతో బీసీ వర్గ చేనేత కార్మిక కుటుంబానికి చెందిన పద్మశాలి అక్కల ప్రియాంక మహాత్మ జ్యోతిబా పులే విదేశీ విద్య పథకంలో ఉన్నత చదు వులకు ఎంపికయ్యారు. వెనక బడిన వర్గాలోని పేదవాళ్లకు మహాత్మ జ్యోతిబా పూలే విదేశీ విద్యా పథకం ఒక వరం అని, విదేశాల్లో పీజీ కోర్సులు చదివేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి వెనుకబడిన వర్గాలకు చెందిన 60 మంది విద్యార్థులను సెలక్షన్ చేయగా జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణా పద్మశాలి కులానికి చెందిన చేనేత కార్మికుడు అక్కల శాంతారాం కుమార్తె అక్కల ప్రియాంక విదేశీ విద్య పథకం కింద సెలక్షన్ కావడం పట్ల సంతోషం వెలిబుచ్చారు. గద్వాల ఎమ్మెల్యే సహాయ సహకారంతో మహాత్మ జ్యోతిబాపూలే ఓవర్సీస్ విద్యానిధి బీసీ వర్గాలకు విదేశీ విద్య పథకం కింద సీటు రావడానికి కృషిచేసిన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యేకి ధన్యవాదాలు. న్యూయార్క్ నందు మాస్టర్ ఆఫ్ సైన్స్ రెండు సంవత్సరాల కోర్స్ పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున 20 లక్షలు స్కాలర్షిప్ ప్రభు త్వం భరిస్తున్నందుకు నాలాంటి బీద, బడుగు, బలహీన వర్గాల బీసీ కులానికి చెందిన చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికీపై చదువులకు విదేశాలలో చదవడానికి చేయూతనిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి ధన్యవాదాలు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, బీద కులాలకు చేయూతనిచ్చే నాయకుడు ఎమ్మెల్యే అని విద్యార్థినీ అక్కల ప్రియాంక తెలిపారు.

## పోగొట్టుకున్న మొబైల్‌ను.. బాధితునికి అప్పగించిన ట్రాఫిక్ ఎస్ఐ




నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ధరూరు మండలం, నెట్టెంపాడు గ్రామానికి చెందిన మెకానిక్ పరుష రాముడుకు సంబం ధించిన మొబైల్ ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట పడిపోవడంతో అట్టి ఫోన్‌ను ట్రాఫిక్ ఎస్ఐ పెట్రోలింగ్ చేస్తుండగా మొబైల్ ఫోన్ దొరికింది. దీంతో పూర్తి వివరాలు తెలుసుకొని బాధితుడు మెకానిక్ పరశు రాముడుకు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు, సిబ్బంది చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బాధితుడు ట్రాఫిక్ ఎస్ఐ బాలచం ద్రుడుకి, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు.. కళానైపుణ్యాన్ని ప్రదర్శించాలి : ప్రిన్సిపాల్





నవతెలంగాణ - జోగులంబ గద్వాల

యువతీ, యువకులు చదువుతో పాటు ఆటలు పాటల్లో తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలందర్‌భాష పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక గద్వాల పట్టణంలోని ఎం ఏ ఎల్ డీ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆడిటోరియంలో భారత ప్రభుత్వం యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం వారు నిర్వహించిన యువ ఉత్సవం 2025 ఉత్సాహ భరితంగా ఉర్రూతలూగి యువకులను కేరింతలను చేసింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలందర్‌భాష మాట్లాడుతూ ప్రతి యువతీ, యువకులు దేశం కోసం దీక్షిత్ భారత్ 2047 డెవలప్మెంట్ కోసం యువత తమ యొక్క తెలివితేటలను ప్రదర్శించి ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామి దేశంగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. పాల మూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ యువతీ, యువకులు చదువుతో పాటు ఆటలు పాటలు, తమ యొక్క కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని జిల్లా స్థాయిలోనే గాక రాష్ట్రస్థాయి దేశస్థాయిలో పాలమూరు కీర్తి ప్రతిష్టలు ప్రదర్శించాలని అన్నారు. జిల్లా యువజన అధికారి కోట నాయక్ ప్రతి యువత సమాజ శ్రేయస్సు కోసం భారతదేశం ప్రపంచంలోనే గర్వపడే దేశంగా అవతరించాలని వీక్షిత్ భారత్ 2047 మన కీర్తి ప్రతిష్టలను అప్పటికి ముందుంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అనిల్ గౌడ్ , రాజేంద్ర కుమార్ ,కళాశాల అధ్యాపక బృందం , వివిధ కళాశాల నుంచి వచ్చిన యువతీ, యువకులు ఈ ప్రోగ్రాంలో పాల్గొని కార్యక్రమాన్ని సాంస్కృతిక కార్యక్రమాన్ని ఆనందోత్సవాల మధ్య విజయవంతం చేశారు.

**యువ ఉత్సవంలో పీజీ విద్యార్థుల ప్రతిభ..**

యువ ఉత్సవ్ 2025 పేరిట మహారాణి ఆదిలక్ష్మిదేవమ్మ డిగ్రీ కళాశాల గద్వాలలో శుక్రవారం నిర్వహించిన వివిధ పోటీలలో పీజీ సెంటర్ గద్వాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ పోటీలలో 5 బహుమతులు దక్కించుకున్నారు. ఫోటోగ్రఫీ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన ఎంఏ తెలుగు ద్వితీయ సంవత్సరం విద్యార్థి ప్రవీణ్ కుమార్, పెయింటింగ్ అండ్ ఆర్ట్ లో ద్వితీయ బహుమతి పొందిన ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థి శ్రీని వాస్, డాన్స్ పెర్ఫార్మెన్స్ లో మొదటి బహుమతి అరుణ అండ్ టీమ్ డాన్స్ పెర్ఫార్మెన్స్‌లో తృతీయ బహుమతి జోహిల్ అండ్ టీమ్ కవిత్వంలో ప్రథమ బహుమతిని ఎంబీఏ మొదటి సంవత్సరం విద్యార్థిని నిఖిత, బహుమతులు పొందిన విద్యార్థులకు ప్రధానాచార్యులు డాక్టర్ చవ్వావెంకట్‌రెడ్డి , డా.మంగళ గిరి శ్రీనివాసులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్ష

నవతెలంగాణ - గట్టు

మండలం కేంద్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాల , జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు మండల పరిధిలోని మాచర్ల జిల్లా పరిషత్ పాఠశాలలోని మూడు పరీక్ష కేంద్రంలోని ప్రశాంతంగా పదో తారీకు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నిర్వహించిన తెలుగు పరీక్షకు 496 మంది విద్యార్థులు హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారని ఎంఈఓ నల్లారెడ్డి తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ , మండల విద్యాధికారి తనిఖీ చేశారు.

నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ మండల కేంద్రంలో పదవ తరగతి పరీక్షలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్షకు మొత్తం విద్యార్థులు 306 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 305 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ప్రతాప్ రెడ్డి పరీక్ష కేంద్రాలను సందర్శించినట్లు ఎంఈఓ అశోక్ కుమార్ తెలిపారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

పదవ తరగతి పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్పీ టీ శ్రీనివాసరావు జిల్లా కేంద్రంలోని విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్ , ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ కూడా ఎలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం అని, పరీక్షా సమయంలో విద్యార్థులకు ఎలాంటి అసౌ కర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సమర్థంగా నియంత్రించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రా లలోనికి సెల్ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని , దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూసి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్పీ వెంట డీఎస్పీ వై మోగిలయ్య , పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ ఉన్నారు.

# 'పది' పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

- కలెక్టర్ బీ.ఎం.సంతోష్
- పరీక్షా కేంద్రాల తనిఖీ
- అంధ విద్యార్థుల పరీక్షా విధానాన్ని ప్రత్యేకంగా పరిశీలన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాల్‌లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు.

పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్ష లను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచిం చారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి తొలి రోజు పరీక్షలకు మొత్తం 7,597 మంది విద్యార్థులు నమోదు కాగా, వీరిలో 7,565 మంది హాజరై,99.58 హాజరు శాతం నమోదయ్యిందని, 32 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. కలెక్టర్ ప్రత్యేకంగా అంధ విద్యార్థుల పరీక్షా తీరును పరిశీలించి, వారికి అందించిన సహాయ రచయిత (స్క్రైబ్), మౌలిక వసతులను సమీక్షిస్తూ, అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.

# మహిళల భద్రతకు పోలీస్ షీ టీమ్స్ : డీఎస్పీ




నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే షీ టీమ్ నం 8712670312కు ఫోన్ చేసి సమచారం అందిస్తే వేధించే వారనీ షీ టీమ్ బృందాలు భరతం పడతాయాని, సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనీ డీఎస్పీ వై. మోగిలయ్య అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గోనుపాడులో ఎస్పీ టీ.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు.. షీ టీమ్ ఆద్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. షీ టీం సేవలు, వేధింపులకు గురై నప్పుడు షీ టీం ను సంప్రదించాల్సిన ఆవశ్యకత, విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ మహిళలు తమ కాళ్లపై తాము ఆర్థికంగా నిలబడాలని, విద్యతోనే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని అన్నారు. మహిళల రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాని తెలిపారు. వేధింపుల రకాలు, షీ టీం ను అప్రోచ్ అయ్యే విధానంపై వివరించారు. విద్యా ఆవశ్యకత, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పోక్సో కేసుల నమోదు, శిక్షలపై వివరించారు. మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాం మోహన్ రావు, షీ. టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి, హన్మంతు , అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కొత్త భావి కబ్జాకు గురికాకుండా కాపాడాలని స్థానికులు శుక్రవారం కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలిపారు.గద్వాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఎదురుగా రాజుల కాలం నాటి సంస్థానాదీశులకు చెందిన ((కొత్త బావి)) సంరక్షించాల్సిన బాధ్యత అందరిది అని, అన్యాక్రాంతానికి గురైన ఈ బావిని తమ ఆధీనంలోకి తీసుకొని ప్రభుత్వ అనుమతి లేకుండా బావి చుట్టూ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించ తలపెట్టిన సందర్భంలో గతంలో మున్సిపల్ కమిషనర్‌కు జనవరి మాసంలో కలెక్టర్ దృష్టికి తీసుకొని పోగా ఇప్పటివరకు ఎలాంటి ప్రభుత్వ పరంగా కార్యాచరణ స్పందించకపోవడం వలన మాజీ మున్సిపాలిటీ చైర్మన్ జీ వేణుగోపాల్ స్థానిక రాజకీయ నాయకుల అండతో బావిని మట్టితో కూల్చడానికి కార్యాచరణ రూపొందించడాని, అక్రమ మట్టితో బావిని పూడుస్తున్నారని, ఈ విషయం ద్వారా తెలియజేస్తూ సంస్థానా దిశల కాలంనాటి కట్టడాలను బావులను పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని పేర్కొన్నారు. తక్షణమే రాజుల కాలం నాటి చరిత్రాత్మకమైన కట్టడాలను కబ్జాదారుల నుంచి రక్షించాలని కలెక్టర్‌ను కోరారు. లేనిపక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అక్రమ కట్టడాన్ని నిలిపివేసి చుట్టుముట్టు ఫెన్సింగ్ చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ బాబు, మోహన్ రావు, శంకర ప్రభాకర్, శుభాన్, నాగరాజ్, ఉప్పేరు సుభాన్, జమ్మిచేడు కార్తీక్, ప్రవిన్, వాల్మీకి, కోళ్ల హుస్సేన్, రంగన్న పాల్గొన్నారు.

# అందుబాటులో వ్యవసాయ యంత్రాలు, పరికరాలు

- జిల్లావ్యవసాయ అధికారి సక్రియనాయక్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం (ఎస్ఎంఏఎం) కింద రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు అందించనున్నారని జిల్లా వ్యవసాయాధికారి సక్రియ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను చిన్న, సన్నకారు మహిళా రైతులు ఎస్సీ, ఎస్టీ మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని, గద్వాల జిల్లాకు రూ.56.88 లక్షలు మంజూరయ్యాయని 2024-25 సంవత్సరం మార్చి నెలాఖరులోగా లబ్దిదారులను ఎంపిక చేసి అవసరమైన యంత్రాలు మరియు ఉపకరణాలు అందించే విధంగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ అయి నట్లు తెలిపారు. దరఖాస్తులను అన్ని మండలాల వ్యవసాయ అధికా రులు స్వీకరిస్తారనీ, అందుబాటులో ఉన్న పనిముట్లను బట్టి లబ్దిదారుల ఎంపిక ఉంటుందని, ఎంపికైన రైతులకు అవస రమైన యంత్రాలు పరికరాలపై రాయితీ పొందే అవకాశం ఉందని తెలిపారు. రాయితీపై అందించే యంత్రాలు ఉపకరణాలు బ్యాటరీస్ స్ప్రేయర్స్ 73, పవర్ స్ప్రేయర్స్ 73, రోటవేటర్స్ 30 , సీడ్ కమ్ ఫార్టీడ్రిల్ 05, డిస్క్ హారో కేజ్ వీల్స్ 39, పవర్ టిల్లర్ 02, స్ట్రా బేలర్స్ 02, ట్రాక్టర్స్ 03, బండ్ ఫార్మర్ 03, పవర్ విడర్ 02, బ్రష్ కట్టర్ 03 అందించనున్నట్లు తెలిపారు.

## అక్రమ అరెస్టులు ఖండించాలి

నవతెలంగాణ - అలంపూర్

మత్స్య కార్మిక సంఘం నాయకుల అరెస్టును ఖండించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు టీ. మద్దిలేటి, సంఘ సభ్యులు బీ.నరసింహ కోరారు. శుక్రవారం వారిని అలంపూర్ పోలీసులు అరెస్టు చేశారు. తాము అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లవలసి ఉండగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసినట్లు మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు టి మద్దిలేటి, సంఘం సభ్యులు బి నరసింహ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మత్స్య కార్మికులను బీసీడీ నుంచి బీసీ ఏకు మారుస్తానని ఎన్నికల ముగిశాక ఇచ్చిన హామీని నెరవేర్చలేదన్నారు. 2025- 26 బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చించాలని, తెలంగాణ రాష్ట్రంలోని 21 జిల్లాలకు డీఎఫ్ సీఎస్ లకు ఎన్నికలు నిర్వహించి ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



# శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లే.. భక్తులకు అన్నదానం



నవతెలంగాణ - గట్టు

మండలం బల్గెర గ్రామంలో దిగంబరస్వామి దేవస్థానం వద్ద ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి పాదయాత్రగా వెళ్లే కర్ణాటక భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని గ్రామస్తులతో కలిసి బాసు హనుమంతు నాయుడు ప్రారంభించి, భక్తులకు తనే స్వయంగా వడ్డించారు. అంతకముందు, శివుని చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవకృపతో భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం ఆత్మసంతృప్తిని కలిగిస్తుందన్నారు. భక్తులు పాదయాత్ర ప్రశాంతంగా సాగాలని దేవుడ్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

- వ్య.కా.స జిల్లాప్రధాన కార్యదర్శి జీ.రాజు



నవతెలంగాణ- అలంపూరు

కౌలు రైతులకు రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ.రాజు కోరారు. శుక్రవారం అలంపూర్ మండల పరిధిలోని ర్యాలం పాడు, సుల్తానాపురం, జిల్లెల్లపాడు గ్రామాలలో ప్రజలు, ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొ ంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులతో పాటు కౌలు రైతులకు కూడా రైతు భరోసా డబ్బులు ఇస్తామని వాగ్దానం చేసిందని, ప్రస్తుతం పెట్టిన బడ్జెట్లో కౌలు రైతులకు ఎలాంటి కేటాయింపులు చేయలేదని విమర్శి ంచారు. రాష్ట్రంలో ఉన్న 23 లక్షల మంది కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి బ్యాంకుల ద్వారా పంట పెట్టుబడికి రుణాలు, సబ్సిడీ క్రింద విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని కోరారు. ఉపాధి కూలీలకు పనిముట్లు, గడ్డపార, తట్ట, టెంటు బిం దెలు ఇవ్వాలని, పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు ప్రమాదం జరిగితే అందుబాటులో మెడికల్ కిట్టు ఉండాలని, ప్రస్తుతం ఎండాకాలంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలతో ఉదయం 8 గంటల నుంచి 11 గంటల లోపు పనులు చేయించాలని కోరారు. సర్వే సంద ర్భంగా 20 రోజుల పని చేసి గుంట భూమి లేని కుటుంబాలు గ్రామాలలో అనేకం ఉన్నాయని, కానీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నిధులు పరిమితమైన సంఖ్యలో వచ్చాయని, ప్రతి ఉపాధి కూలికి ఇంది రమ్మ ఆత్మీయ భరోసా కింద రూ.12వేలు చెల్లించాలని కోరారు. రేషన్ కార్డులు, జాబ్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు నెలకు రూ.2500, రుణమాఫీ రైతు భరోసా, గ్యాస్ సబ్సిడీ ప్రభుత్వం ఇచ్చిన ఆరు వాగ్దానాల అమలు కొరకు ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని చెబుతున్న క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేక ఉపాధి కూలీలకు అవగాహన కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల ఉపాధి కూలీల సంఖ్య రోజురోజుకు తగ్గుతుందని అన్నారు. చేసిన పనికి వారానికి ఇవ్వాల్సిన డబ్బులు నెలలు గడుస్తున్న ఇవ్వడం లేదని అన్నారు. అర్హత ఉన్న వితంతువులు, వృద్దులు, వికలాంగులకు ఆసరా పింఛన్లు అందడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉపాధి కూలీలకు రోజుకు 600 రూపాయల కూలి, ఏడాదికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి నిధులు ఇతర రంగాలకు దారి మళ్ళీయకుండా ఉపాధి కూలీల కోసమే ఖర్చు చేయాలని అన్నారు. దేశంలో 30 కోట్ల మంది ఉపాధి కూలీలు ఉన్నారని, వారి జనాభాకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని అన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించి ఉపాధి కూలీల పొట్ట కొట్టిందని, ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేసే ప్రయత్నం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. అట్టడుగు కులాల ప్రజలు నిరుపేదలు, దళితులు ఉపాధి హామీ పని నిలబెట్టుకోవడం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తుంగభద్ర నది నుండి పూడూరు వరకు సుల్తానాపురం గ్రామం నుండి జిల్లాలపాడు గ్రామం వరకు బీటీ రోడ్డు వేయాలని కోరారు. కంకర వేసి బీటీ రోడ్డు వేయకుండా వదిలి పెట్టడం వల్ల వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని అన్నారు. పూరి గుడిసెలు మట్టి మిద్దెలు ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, లేనియెడల ప్రజలను సమీకరించి దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జయన్న నరసింహ, సురేష్ బాబు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.